TIMES OF VARTHA (18-03-24)f_times of varha main (13-2).qxd 3/18/2024 6:20 AM Page 1



# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | సోమవారం, 18 - మార్చి - 2024 | సంపుటి : 16 | సంచిక : 252 | పేజీలు 07 | వెల : 6/-


## నేడు సుప్రీంకు కవిత



**భర్త అనిల్‌తో పాటు కేటీఆర్, హరీశ్‌రావు భేటీ**

**తొలిరోజు పరిణామాలపై ఆరా**

**ధైర్యంగా ఉండాలి.. న్యాయ సహాయం అందిస్తామని భరోసా**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కస్టడీలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఆదివారం కుటుంబ సభ్యులు కలిశారు. ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు కుటుంబ సభ్యులు, ఆమె న్యాయవాదులు కలిసేలా రౌస్ ఎవెన్యూ కోర్టు కస్టడీ ఆర్డర్‌లో మినహాయింపు ఇచ్చింది. దీంతో ఆదివారం సాయంత్రం న్యాయవాది మోహిత్ రావుతో కలిసి కవిత భర్త అనిల్, సోదరుడు కేటీఆర్, బావ హరీశ్ రావులు ఆమెను కలిశారు. దాదాపు గంట పాటు సాగిన ఈ ములాఖాత్‌లో కస్టడీలో తొలి రోజు జరిగిన పరిమాణాలు, అధికారుల తీరు, ఆరోగ్య పరంగా ఎదురైన సమస్యలు, ఇతర అంశాలపై చర్చించినట్టు తెలిసింది. కవిత కస్టడీలో ఉన్న ఏపీజే అబ్దుల్ కలాం రోడ్ లోని ఈడీ ప్రధాన కార్యాలయం (ప్రవర్తన్ భవన్)కు సాయంత్రం 6 గంటలకు ముందే అనిల్, కేటీఆర్, హరీశ్ రావులు చేరుకున్నారు. వీరికి మద్దతుగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిలు వచ్చారు. అయితే వద్దిరాజు రవిచంద్ర, జీవన్ రెడ్డిలకు ఈడీ ఆఫీస్ మెయిన్ గేట్ వరకు మాత్రమే పర్మిషన్ ఇచ్చారు. కాగా, న్యాయవాది మోహిత్ రావు కోర్టు ఆర్డర్స్‌ను ఈడీ ఆఫీస్ సిబ్బందికి చూపించి లోనికి వెళ్లేందుకు అనుమతి తీసుకున్నారు. అనంతరం భర్త అనిల్, కేటీఆర్, హరీశ్ రావుల వ్యక్తిగత సమాచారాన్ని తీసుకొని మొత్తం నలుగురిని లోనికి అనుమతించారు. అయితే తొలిరోజు ఈ ప్రక్రియ కారణంగా కవితను కలవడం కాస్త ఆలస్యమైంది. దీంతో సమయం ప్రకారం 6 నుంచి 7 గంటల వరకు అనుమతి ఉన్నా, అధికారులు అదనంగా మరికొంత సమయం ఇచ్చినట్టు ఈడీ వర్గాల ద్వారా తెలిసింది. దీంతో 7:33 కి మీటింగ్ రూం నుంచి కేటీఆర్, హరీశ్‌రావులు బయటకు రాగా భర్త అనిల్ కాసేపు ఆమెతో ఏకంతంగా మాట్లాడినట్లు సమాచారం. సుమారు 15 నిమిషాల తర్వాత అనిల్, అడ్వోకేట్ మోహిత్ బయటకు రావడంతో అందరు కలిసి ఈడీ ఆఫీసు నుంచి వెళ్లిపోయారు. మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించారు.

**భావోద్వేగానికి లోనైన కవిత ఆరోగ్య పరిస్థితిపై ఆరా**

ఈడీ కస్టడీలో ఉన్న తనను కలిసేందుకు వచ్చిన కుటుంబ సభ్యులను చూడాగానే కవిత భావోద్వేగానికి గురైనట్టు తెలిసింది. ఈ సందర్భంగా కేటీఆర్, హరీష్ రావులు ఆమెకు భరోసా ఇచ్చినట్టు సమాచారం. తొలుత కుటుంబ సభ్యులను

మిగతా 7లో..

## నా రాజకీయం చూపిస్తా!

- ది మీడియా కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ప్రభుత్వాన్ని పడగొడుతుంటే చూస్తూ ఊరుకుంటమా?
- కుక్క కాటుకు చెప్పు దెబ్బ కొట్టకుండా ఉంటమా?
- అందుకే ఓ గేట్ ఓపెన్ చేసిన.. ఎన్నికల నగారా మోగింది కాబట్టి రాజకీయ
- పార్టీ అధ్యక్షుడిగా పని మొదలు పెట్టిన ఇక ఎన్నికల రూపం చూపిస్తా..
- వంద రోజుల ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛను అందించామన్న సీఎం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'కేసీఆర్ మొదలుకొని కడియం శ్రీహరి వంటి వారి దాకా ఈ ప్రభుత్వం మూడు నెలలు కూడా ఉండదంటూ మాట్లాడుతున్నారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఎన్నికల తర్వాత ఆపరేషన్ మొదలుపెడతామని అంటున్నారు. ఇది దేనికి సంకేతం? వందరోజుల్లో ఎక్కడైనా, ఎప్పుడైనా ఫిరాయింపుల జోలికి వెళ్లానా? కానీ ఈ రోజు వాళ్లిద్దరూ ఒకే లైన్‌లో మాట్లాడుతున్నారు. ఈ ప్రభుత్వాన్ని పడగొడతామంటున్నారు. పడగొడుతుంటే చూస్తూ ఊరుకుంటమా? కుక్క కాటుకు చెప్పుదెబ్బ అంటారు. కొట్టకుంట ఊర్కుంటమా? కొడతం కదా.. అందుకే వందో రోజు మొదలుపెట్టిన. ఓ గేట్ ఓపెన్ చేసిన. ఈరోజు ఓ ఎంపీ, ఓ ఎమ్మెల్యే వచ్చా రు. ఎన్నికల నగారా మోగింది కాబట్టి రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా కూడా పని మొదలు పెట్టిన. నిన్న కోడ్ రానంత వరకు ముఖ్యమంత్రిగా చాలా నిబద్ధతతో ప్రతిరోజూ 18 గంటలు ప్రజల కోసం పనిచేసిన. చిన్న తప్పిదానికి కూడా అవకాశం ఇవ్వకుండా పనిచేసిన. నిన్న 3 గంటలకు ఎన్నికల ప్రధానాధికారి నగారా ఊదిండు. ఇక ఎన్నికల రూపం చూపిస్తా. నా రాజకీయం ఏంటో చూపిస్తా..' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ముఖ్య మంత్రిగా 100 రోజుల పాలన పూర్తయిన సందర్భంగా ఆదివారం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో బషీర్‌బాగ్‌లోని సురవరం ప్రతాప్‌రెడ్డి ఆడిటోరియంలో నిర్వహించిన 'మీట్ ది మీడియా' కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు. వందరోజుల్లో అమలు చేసిన కార్యక్రమాలను వివరించారు. అనంతరం విలేకరుల ప్రశ్నలకు సీఎం సమాధానమిచ్చారు.

**నిజాం నకలునే కేసీఆర్ చూపించారు**

వారసత్వాన్ని తమపై రుద్దాలని చూసినప్పుడు తెలంగాణ సమాజం ఏకమైంది. ప్రజలు దానికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారు. కేసీఆర్ కుటుంబాన్ని అధికారం నుంచి దించారు. ప్రజాస్వామ్యంపై ఆయనకు నమ్మకం లేదు. ఏనాడూ ప్రజల స్వేచ్ఛను గౌరవించ లేదు. నిజాం నకలునే కేసీఆర్ చూపించారు. ఖాసిం రజ్వీ ద్వారా నిజాం తన ఆధిపత్యం, అధికారంపై తిరుగుబాటు చేసిన వారిని అణిచివేసే ప్రయత్నం చేసినట్లు,ప్రభాకర్‌రావు ద్వారా కేసీఆర్ చేశారు. ప్రజల స్వేచ్ఛను హరించాలని భావించారు. అందుకే తెలంగాణ ప్రజలు కేసీఆర్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడారు. 2023 డిసెంబర్ 3న స్వేచ్ఛను తెచ్చుకున్నారు. 1948 సెప్టెంబర్ 17న ఎలాగో అలాగే స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్నారు..' అని రేవంత్ అన్నారు.



**ఆరు గ్యారెంటీలతో సంక్షేమ పాలన**

'వంద రోజుల ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛను అందించాం. మేము పాలకులం కాదు.. సేవకులం అని తెలిపేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం. 6 గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకెళుతున్నాం. ఉద్యమ సమయంలో వాహనాలపై రాసుకున్న 'టీజీ'ని అమల్లోకి తీసుకొచ్చాం. ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించుకున్నాం. తెలంగాణ తల్లి, ప్రభుత్వ చిహ్నాల్లో రాజ దర్పాలను తొలగించే ప్రయత్నం చేస్తున్నాం. సచివాలయంలోకి అందరికీ ప్రవేశం కల్పించాం. 2004 నుంచి అమలవుతున్న సంక్షేమ పథకాలతో పాటు మేము ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నింటినీ అమలు చేస్తూ ముందుకెళ్తున్నాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని 26 కోట్ల మంది వినియోగించుకున్నారు. ఇప్పటివరకు 8 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించాం. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో మరిన్ని వ్యాధులను చేర్చడమే కాకుండా పరిమితి రూ.10 లక్షలకు పెంచాం. 32 లక్షల కుటుంబాలు 200 యూనిట్ల వరకు ఉచిత్ విద్యుత్ పథకాన్ని అందుకున్నాయి..' అని సీఎం వివరించారు.

**కేంద్రం, గవర్నర్‌తో సామరస్యంగా ముందుకు..**

మిగతా 7లో..

## ఖబర్దార్ సిఎం రేవంత్..

# ఒళ్లు దగ్గర పెట్టుకో ! : ఈటెల

- ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని హెచ్చరించిన ఈటెల
- వ్యాపారులను బెదిరించిన వసూళ్ల చిట్టా రికార్డ్ అవుతుంది
- సిఎం పదవి చేపట్టిన నెలరోజుల్లో రెండు నాల్కల ధోరణి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు, ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలని, ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని, ఖబర్దార్ అంటూ మల్కాజిగిరి బిజెపి ఎంపి అభ్యర్థి ఈటల రాజేందర్ హెచ్చరించారు. వ్యాపారస్తులను బెదిరింపులకు గురి చేసిన వసూళ్ల చిట్టా రికార్డ్ అవుతుందన్నారు. నడమంత్రపు సిరిలాగా ముఖ్యమంత్రి పదవి వచ్చిన రేవంత్ నెల రోజుల్లో రెండు నాల్కల ధోరణితో మాట్లాడుతున్నారని. ప్రధాని మోడీ మా పెద్దన్న, ఆయన ఆశీర్వాదం ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కొంపల్లి, అల్వాల్ ఫ్లై ఓవర్ కోసం 175 ఎకరాల రక్షణ రంగ భూమిని కేటాయించారని చెప్పిన సిఎం మళ్లీ మోడీని విమర్శించడం చూస్తే మాజీ సిఎం కెసిఆర్ బాటలో నడుస్తున్నారని మండిపడ్డారు. నోరు, ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలని అధికారం ఉందని ఏది పడితే అది మాట్లాడితే సహించడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు. కెసిఆర్ ఫోన్ టాపింగ్ చేస్తున్నారని విమర్శించిన రేవంత్‌రెడ్డి కూడా ఫోన్ టాపింగ్ చేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. అప్రజాస్వామికం వ్యవహరిస్తే ఖబర్ధార్ అంటూ%ా ా%పిల్లి కళ్ళు మూసుకొని పాలుతాగినట్టు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి పార్టీ నిధులు పంపించడానికి ఇక్కడ ఉన్న వ్యాపారస్తులను ఎంత వేధిస్తున్నది, ఎంత బ్లాక్ మెయిల్ చేస్తున్నది రికార్డ్ అవుతుందని స్పష్టత ఇచ్చారు. ఒక్క రాష్ట్రంలో ఉండి తానే అనుకుంటున్నావని, నిన్ను వీక్షించే వారు కూడా ఉన్నారని మర్చిపోకు అని రేవంత్‌కు చురకలు వేశారు. మల్కాజిగిరిలో ఎవరు వచ్చినా, ఎంత ఖర్చుపెట్టిన బిజెపి గెలుస్తుందని, అక్కడి



ప్రజల ఆశీర్వాదం తమకే ఉంటుందని ధీమా -వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ ఏనాడు అలవికాని హామీలు ఇవ్వలేదని, దేశ చరిత్రలో ఎక్కడా లేనన్ని హామీలు ఇక్కడ కాంగ్రెస్ ఇచ్చిందని విమర్శలు చేశారు. మా పాలన నచ్చితే 370 సీట్లు ఇవ్వాలని, ఎన్‌డిఏ కూటమికి 400 సీట్లు ఇవ్వాలని మోడీ కోరుతున్నారని పేర్కొన్నారు. ఎంత మెజారిటీ వచ్చినా తోడుగా వచ్చిన పార్టీలను విస్మరించకుండా ఎంతో గౌరవించారన్నారు.



## నేటి నుంచి టెన్త్ పరీక్షలు

**ఉదయం 9.30 గంటల నుంచి మ.12.30 గంటల వరకు పరీక్షలు**

**రాష్ట్రవ్యాప్తంగా 2,676 కేంద్రాలు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం(మార్చి 18) నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలు ఏప్రిల్ 2వ తేదీ వరకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయి. ఉదయం 9.35 గంటల వరకు విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఆ తర్వాత వచ్చిన విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరు. పదవ తరగతి పరీక్షలకు 11,469 పాఠశాలల నుంచి మొత్తం 5,08,385 మంది విద్యార్థులు హాజరవుతుండగా, అందులో బాలురు 2,57,952 మంది, బాలికలు 2,50,433 మంది ఉన్నట్లు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలకు 2676 ఛీఫ్ సూపరింటెండెంట్‌లు, 2676 డిపార్ట్‌మెంటల్ అధికారాలను, 30 వేల మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు పేర్కొన్నారు. పది పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 144 ఫ్లైయింగ్ స్కాడ్‌లను నియమించారు.అలాగే విద్యార్థులు ఇబ్బంది పడకుండా బస్సులు నడపాలని ఆర్‌టిసిని విద్యాశాఖ కోరింది. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. పరీక్ష జరిగే సమయంలో పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలు మూసివేసేలా అధికారులు చర్యలు చర్యలు తీసుకున్నారు.

మిగతా 7లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

సోమవారం,
18-03-2024



## తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నగరి గారి ప్రీతం




టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి నియోజకవర్గం తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నగరి గారి ప్రీతం నియమితులై శనివారం నాడు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిన సందర్భం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన యువజన కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బైరు చిరంజీవి కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ గా గతంలో పనిచేశారు. తుంగతుర్తి అసెంబ్లీ టికెట్ ఆశించి బంగపడ్డారు. ఈ మేరకు ఆయన సేవలను గుర్తించి సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి బండారు ప్రశాంత్ రెడ్డి, దేవా తదితరులు ఉన్నారు.

## అనుమతులు లేకుండా ఇసుక రవాణ చేస్తున్న ట్రాక్టర్ పై కేసు నమోదు

### అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

### ఎస్సై సత్యనారాయణ గౌడ్



టైమ్స్ అఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండల పరిధిలో తేదీ 17.03.2024 రోజున ఉదయం 07:00 గంటలకు తిరుమలగిరి మండలం అనంతారం గ్రామ శివారు యందు గల బిక్కెరు వాగు నుండి ఏలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న బెల్లి సాయి అను వ్యక్తి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఆదివారం పట్టుకున్నట్లు ఎస్సై సత్యనారాయణ గౌడ్ తెలిపారు. మండలంలో నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం ట్రాక్టర్ యజమాని పై కేసు నమోదు చేశారు. ఎస్సై మాట్లాడుతూ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## తాటి చెట్టు పై నుండి జారిపడి గీత కార్మికులు మృతి

టైమ్స్ అఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధిజి



ఈ రోజు ఆనంగా తేదీ 17.03.2024 రోజున ఉదయం 08.30 గంటలకు తిరుమలగిరి మండలం గుండెపూరి గ్రామం కులవృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో మోకు జారి కింద పడిపోవడంతో గీత కార్మికుడు పాలకుర్తి వెంకన్న తండ్రి వీరయ్య వయస్సు (40) ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి జారిపడి అక్కడికక్కడే మృతి చెందాడు. చికిత్స నిమిత్తం తోటి గీత కార్మికులు తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయాడని మృతుని భార్య పాలకుర్తి పద్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు.

## మెపా మండల అధ్యక్షునిగా సాయిని మనోహర్ ముదిరాజ్



టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి గ్రామానికి చెందిన సాయిని మనోహర్ ముదిరాజ్ ను ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (మెపా ) మండల అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో సుమారు 60 లక్షల జనాభా ఉన్న ముదిరాజులకు సరైన రిజర్వేషన్లు అందడం లేదని ముదిరాజుల రిజర్వేషన్ వాటా అనే నిదానంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. అనంతరం జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించిన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కోల కరుణాకర్ ముదిరాజ్ కు ధన్యవాదాలు తెలిపారు. ముదిరాజ్ యువత విద్య,ఉపాధి,సాధికారత కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయలన్నారు. ఈ కార్యక్రమంలో మేకల రాంబాబు,వేల్పుల గణేష్,కుంభం సతీష్,కోటి ప్రసాద్,కిరణ్,సాయిని రాము, గణేష్,జిన్నె అశ్విన్,ఉపేందర్,నాని మాధవ్, శేషు, ధోని, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి 10వతరగతి పరీక్షలు.. ఏర్పాట్లు పూర్తి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

పదవతరగతివార్షిక పరీక్షలు నేటి నుండి ప్రారంభం కానున్న దృష్ట్యా ఎడపల్లి మండలంలోని పరీక్ష కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈమేరకు ఎంఈఓ రామారావు, తహసీల్దార్,ఎంపీడీఓ గోపాల కృష్ణ ,ఎస్సై విక్రమ్ లు పరీక్ష కేంద్రాలను పరిశీలించి వసతులపై ఆరాతీశారు. నేటి నుండి ఈనెల 30వ తేదీ వరకు కొనసాగనున్న పరీక్షల్లో స్టూడెంట్స్ కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు గట్టి చర్యలు చేపట్టారు. ఎడపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ తెలుగు మీడియం, జిల్లా పరిషత్ హైస్కూల్ ఉర్దూ మీడియంతో పాటు జానకంపెట్ గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలోని వివిధ గ్రామాలలోని పదవ తరగతిస్టూడెంట్స్ 10వ తరగతి స్టూడెంట్స్ ఈ పరీక్షా కేంద్రాలలోపరీక్షలువ్రాయనున్నారు. ఎడపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ తెలుగు మీడియంలో, జిల్లా పరిషత్ హైస్కూల్ ఉర్దూ మీడియంలో, జానకంపెట్ గ్రామంలోని జిల్లా పరిషద్ హై స్కూల్లో మొత్తం 3కేంద్రాల్లో 465మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు. ఈమేరకు పరీక్ష కేంద్రాల వద్ద జీరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని అధికారులు తెలిపారు.

## వార్త రాసినందుకు భగీరథ అధికారి బెదిరింపులు...

### అక్రమాలను వెలుగులోకి తేవడంతో విలేఖరికి ధమ్కీ... రికార్డుల చోరీ జరిగిందంటూ ఆరోపణలు..




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

మిషన్ భగీరథ పథకంలో అక్రమాలపై వార్తలు రాసినందుకు ఓడివిజన్ స్థాయి అధికారి టైమ్స్ ఆఫ్ వార్త రిపోర్టర్ పై బెదిరింపులకు పాల్పడ్డారు. నిజాన్ని నిష్పక్షపాతంగా రాసినందుకు ' నీపై కేసులు పెడతామంటూ జాగ్రత్త" అంటూ హెచ్చరించారు. చేసేది అక్రమాలు.. ఆపై బెదిరింపుల పర్వం.. మాటల గారడితో మభ్యపెట్టే తత్వం.. ఇవీ ఆ అధికారి అసలు నైజం. గత15 రోజులుగా "టైమ్స్ ఆఫ్ వార్త దినపత్రికలో " మిషన్ భగీరథలో అక్రమాలపై కథనాలు వచ్చాయి. ఈ క్రమం లోనే అధికారులు దిద్దుబాటు చర్యలకు పూనుకున్నారు. నవీపేట్ మండల కేంద్రం శివారులో వృధాగా బిపిటిలు, కుర్ణపల్లి, తాణాకలాన్ గ్రామాల మధ్య అబ్బయ్య దర్గా వద్ద ఏర్పాటు చేసిన సంపుకు వ్యవసాయ ఉచిత విద్యుత్ ను వాడుకొంటూ విద్యుత్ చౌర్యానికి పాల్పడడం, అలాగే జమ్లం శివారులో బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారి ప్రక్కన గతంలో ఓ రైతు పట్టా భూమిలో వేసిన పైప్ లైన్ లను ఎలాంటి ఎస్టిమేషన్ లేకుండానే ప్రైవేటు వ్యక్తులతో షిఫ్టింగ్ చేయించడం వంటి కథనాలు ప్రచురితం కాగా వాటి పై దిద్దుబాటు చర్యలు చేపట్టారు. అయితే శనివారం టైమ్స్ ఆఫ్ వార్త దినపత్రికలో "మిషన్ భగీరథలో నకి"లీలలు"... ఔట్ సోర్సింగ్ లో నకిలీ ఉద్యోగుల పేరిట రికార్డులు? " అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి వివరణ ఇవ్వాల్సింది పోయి బెదిరింపులకు పాల్పడటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దినపత్రికలో కథనం ప్రచురితమైన రోజు నుండి సదరు అధికారి తన అనుచరులతో సదరు టైమ్స్ ఆఫ్ వార్త విలేఖరికి ఫోన్ కాల్స్ చేయించడమే కాకుండా ఆ అధికారి తమతో మాట్లాడనడం కొసమెరుపు. అయితే సదరు విలేకరి దీనికి స్పందించకపోవడంతో ఆదివారం ఉదయం సదరు డివిజన్ స్థాయి అధికారి భగీరథలో పనిచేస్తున్న తన అనుచరులను ఆవిలేఖరి ఇంటికి పంపడమే కాకుండా ఏమైనా ఉంటే మాట్లాడుకొందామంటూ వారు చెప్పడం గమనార్హం. అంతేకాకుండా అక్కడికి వచ్చిన వ్యక్తులు తమ ఫోన్ ద్వారా ఆ అధికారితో మాట్లాడించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో సదరు అధికారి తమ కార్యాలయం తలుపులు బద్దలుకొట్టి రికార్డులు దొంగిలించారని పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేస్తామని హెచ్చరించారు. దీంతో సదరు విలేఖరి తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని ఏమైనా చేసుకొండని ధైర్యంగా సమాధానం ఇవ్వడంతో అక్కడికి వచ్చిన ఇద్దరు వ్యక్తులు వెనుదిరిగారు.

### అసలేం జరిగింది....?

గ్రామాల్లో క్షేత్రస్థాయిలో భగీరథ నీటి సప్లై కి ఎలాంటి ఆటంకం కలుగకుండా మిషన్ భగీరథలో వేలాది మంది ఔట్ సోర్సింగ్ వాల్వ్ ఆపరేటర్ ఉద్యోగులను కాంట్రాక్టు పద్ధతిలో బర్తి చేశారు. ఈపోస్టులను భర్తీచేయడానికి స్థానిక మెగా కంపెనీకి అవకాశం కల్పించారు. ప్రభుత్వం ఇచ్చిన డిజైన్లు, డ్రాయింగ్‌ల ప్రకారం భగీరథ ట్యాంకులు, గ్రామాల్లోకి నీటిని వదలడం వీరి విధి. ప్రతిరోజూ ఫీల్డ్‌లో తనిఖీలు నిర్వహించడం,గ్రామాల్లో నీటి సరఫరాపై దృవీకరణలు ఉన్నతాధికారులకు పంపడం తదితర పనులు చేయాలి. అయితే దీన్ని అదునుగా చేసుకొని పని చేయకున్నా నకిలీ వ్యక్తులను పని చేస్తున్నట్లు రికార్డుల్లో చూపిస్తూ భగీరథ అధికారులు తమ జేబులు నింపుకొంటున్నారనే ఆరోపణలు ఈకథనంలో ఉటంకించడం జరిగింది. బోధన్ డివిజన్ లో బోధన్, రెంజల్, ఎడపల్లి, నవీపేట్ మండలాలకు కలుపుకొని మొత్తం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సుమారు 39 మంది ఉండగా రికార్డులు మాత్రం అంతకు ఎక్కువే ఉన్నట్లు అధికారులు చూపుతు న్నారని ఆరోపణలు బోధ న్ డివిజన్‌లో 7గురు సూపరువైజర్లు, ఇంజినీర్ లు పనిచేస్తున్నారు. అలాగే వాల్వ్ ఆపరేటర్లు బోధన్ మం డలంలో 11 మంది, రెం జల్ లో ముగ్గురు, ఎడపల్లిలో 4గురు, నవీపేట్ మండలంలో 12 మంది, ఒక స్వీపర్, ఒక వాచ్మెన్



పనిచేసున్నారు. మొత్తానికి సుమారు 39మంది పని చేస్తుండగా అధికారులు మాత్రం తమ అటెండెన్స్ రిజిస్టర్ లలో 45మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పని చేస్తున్నట్లు చూపిస్తున్నారనే కథనంతో అధి కారుల్లో కలవరం మొదలైంది. ఎక్కడ తమపై వేటు పడుతుందో అని వాస్తవాన్ని జీర్ణించుకోలేని ఆ అధికారి తన అనుచ రులతో సంధి కోసం పంపాదు ససేమిరా అనడంతో బెదిరిం పులకు పాల్పడడం విశేషం. దీనిపై సదరు విలేఖరి తెలం గాణా రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టియుడబ్ల్యూజే. ఐజేయు) జిల్లా నాయకులకు పిర్యాదు చేశాడు. నిజాలు రాసి అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చిన సదరు విలేఖరి అండగా ఉంటామని యూనియన్ జిల్లా నాయకులు హామీ ఇచ్చారు.

## సిపిఐ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలోకి భారీగా చేరుతున్నారు

### కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



ప్రజా సమస్యలపై సిపిఐ పార్టీకి ఉన్న అవగాహన, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలే తమ బాధ్యతగా భావించి ప్రజాసేవలో తరిస్తున్న సిపిఐ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై తమ పార్టీలోకి భారీగా చేరికలు చోటు చేసుకోవడం శుభ పరిణామం అని కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు కూనంనేని సాంబ శివరావు అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి, సిపిఐ అబ్దుల్లాపూర్మెట్ మండల సమితి కార్యదర్శి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యదర్శి పాలమాకుల జంగయ్య ఆధ్వర్యంలో ఆదివారం కూనంనేని సమక్షంలో కొంతం మాధవ రెడ్డి అతని అనుచరులు భారీ సంఖ్యలో సిపిఐ పార్టీ లోకి చేరడం జరిగింది. శంషాబాద్ లో జరుగుతున్న పార్టీ రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరైన కూనంనేని సాంబ శివరావు సమక్షంలో వారు సిపిఐ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కూనంనేని వారికి సిపిఐ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా కూనమిని సాంబశివరావు మాట్లాడుతూ సిపిఐ పార్టీ నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలకు ప్రజల నుండి పూర్తి మద్దతు లభిస్తుందన్నారు. తాము అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామన్నారు. పార్టీలో చేరుతున్న నూతన కామ్రేడ్స్ సిపిఐ పార్టీ సిద్ధాంతాలను పాటిస్తూ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్తూ సిపిఐ పార్టీ ఎదుగుదలకు కృషి చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శిలు పబ్బతి లక్ష్మణ్, అజ్మీర్ హరి సింగ్ నాయక్, మండల కార్యవర్గ సభ్యులు కేతరాజు నరసింహ,దాసరి ప్రసాద్, నవనీత, అరుణ, పుల్లయ్య, నారాయణరెడ్డి, నిరంజన్, దేవమ్మ, చందన, కాంతి, భిక్షు, ఆవుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ గా జనక్ ప్రసాద్

### హర్షం వ్యక్తం చేసిన ఐఎన్టీయూసీ నేతలు



టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రకటించిన కార్పొరేషన్ చైర్మన్ల నామినేటెడ్ పదవుల్లో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) సెక్రటరీ జనరల్, ఐఎన్టియుసి జాతీయ కార్యదర్శి, వేజ్ బోర్డ్ (జెబిసిసిఐ) ఐఎన్టియుసి శాశ్వత సభ్యులు బి జనక్ ప్రసాద్ ను రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ గా నియమించింది. జనక్ ప్రసాద్ నియమకం పట్ల స్థానిక ఐఎన్టీయూసీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి శ్రేణులు జనక్ ప్రసాద్ ను శాలువా, పూలమాల తో ఘనంగా సన్మానించి, పుష్పం గుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, జనాక్ ప్రసాద్ నియామకం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలకు, ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి సంజీవరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, ఏరియా కార్యదర్శులు దొరిశెట్టి చంద్రశేఖర్, బత్తుల వేణు, కేకే 5గని అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి హనుమండ్ల రాజేంద్రప్రసాద్, నాయకులు చక్రపాణి, కమల్, కన్నయ్య, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా వడగళ్ల వాన వల్ల దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించిన

### బిజెపి బాన్సువాడ నియోజకవర్గ నేత శ్రీనివాస్ గార్గే....



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ ప్రాంతంలోని నాగారం గ్రామంలో నిన్న రాత్రి ఆకస్మితకంగా కురిసిన వడగళ్ల వాన వల్ల దెబ్బతిన్నటువంటి వరి పంటలను సందర్శించిన శ్రీనివాస్ గార్గే .ఈ సందర్భంగా నష్టపోయినటువంటి రైతులను పరామర్శించి స్థానిక వ్యవసాయ అధికారులతో జరిగినటువంటి పంట నష్టం గురించి చర్చించి ,పూర్తిగా నష్టపోయిన ప్రతి ఎకరానికి వంద శాతం నష్ట పరిహారన్ని రాష్ట్ర ప్రభుత్వము నష్ట పోయిన రైతులకు చెల్లించి ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా గత రాష్ట్ర ప్రభుత్వము ప్రధాన మంత్రి ఫసల్ భీమ యోజన పథకాన్ని అమలు చేయకుండా రైతులను నటేట ముంచితే, ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వము రైతు బంధును ఇవ్వకుండ ఎన్నికల కోడ్ అనే సాకుతో రైతులను మోసం చేసింది అని ఆరోపించారు. ఈ పంట నష్ట పరిహార విషయములో ఏటువంటి ఆలస్యం గానీ అలసత్వం గానీ ప్రదర్శిస్తే బీజేపీ అధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున్న ఆందోళన కర్యక్రమాలు నిర్విహిస్తం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్షపల్లి సాయిరెడ్డి, మాజీ జిల్లా ప్రధానకార్యదర్శి,దవుగారి డకయ్యా మాజీ ఎంపీటీసీ, బీజేవైయం జిల్లా ఉపాధ్యక్షులు,నాగరాజు తదితరులు, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
18-03-2024


# కంప చెట్లు గుంతల రోడ్డు ప్రయాణ పాట్లు

## రామచంద్రపురం వెళ్లే మట్టి రోడ్డు..ఇక మా బాధలు చూడరా సారు



టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండల పరిధిలోని రామచంద్రపురం వెళ్లే రోడ్డు గత 40 సంవత్సరాల నుండి కూడా మా రోడ్డును కంకర గుంతల మట్టి రోడ్డుగా ఉ ఒడడంతో మా గ్రామస్తులు పలు గ్రామాలకు వెళ్లి వచ్చే మార్గ మధ్యంలో బొందలలో గుంతలలో ద్విచక్ర వాహనదారులు గాయాల పాలు అవుతున్నామని మొరపెట్టుకున్నప్పటికీ మా గోడును పట్టించుకోకపోవడం నాయకులు మారిన ప్రభుత్వాలు మారిన అభివృద్ధి మాత్రం ఎక్కడేసిన గొంగడి అక్కడనే ఉన్నట్లుగా ఉంది, మండలంలోని రామచంద్రపురం గ్రామ పరిస్థితి ఈ గ్రామానికి వెళ్లాలంటే మండలంలోని 365 జాతీయ రహదారి నుంచి దాదాపు రెండు కిలోమీటర్ల వరకు ఉంటుంది ఈ రోడ్డు మట్టి రోడ్డు కావడంతో పూర్తిగా గుంతలమయంగా తయారు అయింది,ప్రజలకు ఈ రోడ్డుపై వెళ్లే ద్విచక్ర వాహనదారులకు నరకయాతనగా మారింది ఎన్నో సార్లు కింద పడి గాయాల పాలు అయినప్పటికీ గత పాలకులు మా గ్రామానికి రెండు కిలోమీటర్ల రోడ్డును కూడా సాంక్షన్ చేయలేకపోయారు ఎంతోమంది ప్రజాప్రతినిధులు ఉన్నప్పటికీ మా గ్రామాన్ని మర్చిపోయారు గత పాలకులు 20 లక్షలు మంజూరు చేయించి 500 మీటర్ల వరకు సిసి రోడ్డు వేయించారు కేవలం ఓట్లప్పుడు మాత్రమే వచ్చి ఓట్లు అడుగుతారు కానీ తమ కష్టాలకు మాత్రం పాలకులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అదే విధంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డుకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 5 లక్షలు మంజూరు చేయించి కొంత సీసీ రోడ్డు వేయించారు. అయినా మరో కిలోమీటర్ పైనే మట్టి రోడ్డుగా మిగిలి ఉంది ఇప్పటికైనా అధికారులు ప్రజాబంధువులు స్పందించి మా గ్రామానికి మిగిలిన ఉన్న మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా లేదా సిసి రోడ్డుగా గ్రామ ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. పంచాయతీరాజ్ ఏఈ లావణ్య వివరణ అడగగా. ఈ గ్రామానికి వెళ్లే మట్టి రోడ్డుకు గతంలో కొంత సీసీ రోడ్డు నిర్మాణం జరిగింది ప్రస్తుతం మిగిలి ఉన్న కిలోమీటర్లు పైన గల మట్టి రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని ఈ మధ్యనే ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాము ప్రతిపాదనాల తగ్గట్టుగా ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాగానే మిగిలిన పనులు పూర్తి చేస్తామని ప్రతిపాదనలు పంపమని వారు తెలిపారు. ఇకనైనా మా ఊరికి డ్రాంబర్ రోడ్ వేయాలని వేడుకుంటున్నారు.

# 2 లక్షల రైతు రుణ మాపి తక్షణమే చేసి, పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 25000 చెల్లించాలి

## - అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్)




టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి కేంద్రంలో అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో 2 లక్షల రైతు రుణ మాపి తక్షణమే చేసి,పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 25000 చెల్లించి యాసంగి నుండి క్వింటాకు 500 బోనస్ ఇవ్వాలని నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తా అని నేటికి 100 రోజులు గడుస్తున్న చేయకపోవడం మూలంగా కొత్త రుణాలు తీసుకోవడం కొరకు రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు.ఎస్సారెస్పీ నీరు చివరి ఆయకట్టు వరకు అందించని మూలంగా కొన్ని మండలంలోని అనేక గ్రామాలలో వరి పంట ఎండిపోయి రైతుకు మరింత నష్టానికి గురికావాలిసీ వచ్చింది. అనేకసార్లు అధికారులకు చెప్పిన ఫలితం లేకుండా పోయింది. అధికారుల పర్యవేక్షణ లేని మూలంగా ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్ళు వాడుకోవడం మూలంగా చివరాయకట్టువరకు నీరు అందడం లేదు. ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అప్పుల పాలవుతున్నారు దీనికి కారణం ప్రభుత్వమే కాబట్టి వ్యవసాయ, రెవెన్యూ అధికారులు పరిశీలన చేసి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25000 చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ యాసంగి నుండి క్వింటాకు 500 బోనస్ ఇవాళ అన్నారు. మద్దతు ధరల చట్టం అమలయంత వరకు పోరాడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్, బీఓసి జిల్లా కార్యదర్శి దేశోదు మధు,ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షులు సంపేట కాశయ్య, యానాల సుధాకర్ రెడ్డి, లింగయ్య,నాతి ఉప్పలయ్య,కడారి సైదులు, వేముల గణేష్,దిగోజు వీరాచారి, భయ్యం లింగమల్లు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా రాజు ముదిరాజ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

చిన్నగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శిగా ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన దాసరి రాజు ముదిరాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆదివారం ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్షులు దుండి వెంకన్న ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సూచనలతో ఏకగ్రీవంగా రాజును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన ప్రధాన కార్యదర్శి రాజు ముదిరాజ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్న సందర్భంగా ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి నా సాయశక్తుల చిన్నగూడూరు మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తానని అంతేకాకుండా వచ్చే పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీని గెలిపించే విధంగా కష్టపడతానని అన్నారు.నా ఎన్నికకు సహకరించిన ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామ చంద్ర నాయక్, మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్షులు దుండి వెంకన్న, మండల సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, నాయకులు రంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లూరు కృష్ణారెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉగ్గంపల్లి గ్రామ అధ్యక్షుడు గండ్లే భద్రయ్య, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు వేకట్య, ఉపాధ్యక్షులు బర్తపుర యకన్న, గ్రామ ప్రథమ కార్యదర్శి శ్రీపాల్, గ్రామ ఉపాధ్యక్షులు మేఘ్య, యూత్ అధ్యక్షులు దాసరి యకన్న, సేవాలల్ మండల అధ్యక్షుడు జగన్, బాలు, లక్ష్మ, శ్రావణ్, అజయ్, మహేష్, మధు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్ కోసం నిధులు కేటాయించాలి

## మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ ప్రభుత్వం 16 కార్పొరేషన్ లను ప్రకటించడం శుభపరిణామమని, అందులో మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ను ప్రకటించడంతో పాటు నిధులు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత అన్నారు. జిల్లా మున్నూరు కాపు సంఘం నిజామాబాద్ ఆధ్వర్యంలో నగరంలోని ప్రగతి నగర్ లోని మున్నూరు కాపు కళ్యాణ మండపంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత మాట్లాడుతూ.. మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఇచ్చిన రేవంత్ రెడ్డికి, మంత్రి మండలికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ప్రత్యేకంగా నిధులు ఇచ్చి మున్నూరు కాపు అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని, రైతుల సంక్షేమం కోరే ప్రభుత్వం అని, కాంగ్రెస్ ప్రభుత్వంలో సబ్బండ వర్గాలకు న్యాయం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ధర్మపురి సురేందర్, వెంకటేష్, దారం సాయిలు, శరత్, ప్రధాన కార్యదర్శి బంటు బలరాం, ఆకుల చిన్న రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# రాములు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని దుబ్బగూడెం నకు చెందిన రత్నం రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రత్నం రాములు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు జి దుర్గయ్య మాట్లాడుతూ, రాములు మరణం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి భవన నిర్మాణ కార్మిక సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా రాములు కుటుంబ సభ్యులకు సంఘం ఆధ్వర్యంలో 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని,25కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హోమియో వైద్యం ఎంతో మంది ప్రాణాలను నిలబెట్టింది

## వైద్య శిబిరంలో న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

హోమియో వైద్యం ద్వారా కొంతమంది ప్రాణాపాయ స్థితిలో ఉన్న సందర్భంలో వారికి హోమియో మందులు వాడడం వలన వారు ప్రాణాలతో ఉన్నారని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు. నగరంలోని హరిత నగర్ ఆకుల హన్మంతు మహిళా భవన్ లో మానవతావాది ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ వెంకట్ రెడ్డి పదవి విరమణ చేసిన సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత హోమియో వైద్య శిబిరంలో ఆకుల పాపయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గల్లీలో చాలామంది అత్యవసర ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు వెంకట్ రెడ్డి హోమియో వైద్యం ద్వారా వాళ్ళ ప్రాణాలను కాపాడుకొగలిగామని అన్నారు. అంతకుముందు కూడా కొంతమంది అనారోగ్య బారిన పడితే హోమియో మందులు వాడడం వల్లనే వారి జీవితాలను నిలబడ్డాయని గుర్తు చేశారు. ఇదే కాకుండా అల్లోపతిలో ఈరోజు మందులు అంటే వ్యాపార రంగంగా మారిందని, వైద్యం అంటేనే వ్యాపారంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. హోమియో, ఆయుర్వేదం, యునాని లాంటి మందులు ప్రజలకు అందుబాటులో ఉండే ధరలలో చాలా ఉన్నాయని అన్నారు. ఇవి నయం చేసే మందులని ప్రజలు కొద్దిగా ఓపికతో వాటి వైపు చూస్తే ఖచ్చితంగా దాని ఫలితం తెలుస్తుందని అన్నారు. డాక్టర్ వెంకట్ రెడ్డి లాంటి మానవతావాది 35 సంవత్సరాలుగా ప్రభుత్వ వైద్యం పేదలకు అందిస్తూనే మరోవైపు సెలవుల్లో కూడా పేదలకు అతి తక్కువ ఫీజుతో వైద్యం అందించి గొప్ప పేరును సంపాదించారని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి హోమియో వైద్యుడు డాక్టర్ వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రజలు కొద్దిగా ఓపికతో తన శరీరాన్ని తాను అదుపులో పెట్టుకుంటే సగం రోగాలు రాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చున్నారు. హోమియో వైద్యంలో వాళ్ళ శరీరతత్వాన్ని వాళ్ళ ఆహారపు అలవాట్లను కరెక్ట్ గా డాక్టర్ కు తెలియజేసినట్లయితే డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ద్వారా ఎంతటి పెద్ద రోగాన్ని అయినా సరైన సమయంలో తగ్గించుకోవచ్చని తెలిపారు. ప్రతి చిన్న సమస్య నుంచి కుటుంబ, ఆర్థిక సమస్య వరకు టెన్షన్ పడితే అది పెద్ద సమస్యగా తయారు అయ్యి అనారోగ్యానికి దారి తీస్తుంది అని తెలిపారు. కుటుంబంలో అందరూ కలిసిమెలిసి సఖ్యతతో ఉన్నప్పుడు ఒక మంచి అవగాహనతో ఉన్నప్పుడు చాలా మేరకు రోగాలు రాకుండా ఉంటాయని, ఆ విధంగా ఆలోచనతో ప్రజలు ఉన్నప్పుడే వైద్యానికి ఎక్కువ ఖర్చు చేసుకోవాల్సిన అవసరం ఉండదని తెలిపారు.అనంతరం వివిధ పార్టీల నాయకులు ప్రముఖులు డాక్టర్ వెంకట్ రెడ్డి దంపతులను సన్మానించారు. ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ స్పందన ఉచిత వైద్యం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏనుగందుల మురళి, కార్మిక సంఘ నాయకులు సిద్ధి రాములు, ఆకుల సత్యనారాయణ, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు వనమాల సత్యం, రమేష్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు అరుణ, సరిత, నర్సవ్వ, సబిత, నాయకులు జన్నారపు రాజేశ్వర్, ఇఫ్టు నాయకులు శివ, రవి, రాజన్న లతో పాటు స్నేహితులు, న్యాయవాదులు, రిటైర్డ్ ఉద్యోగులు, శ్రీనగర్ (పాల్దా) గ్రామ ప్రజలు డాక్టర్ వెంకట్ రెడ్డి పదవీ విరమణ చేసిన సందర్భంగా ఘనంగా సన్మానించారు.

# అకాల వర్షం, వడగళ్లతో నష్టపోయిన పంటలను పరిశీలించిన మాజీ స్పీకర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడబీ

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం కిష్టాపూర్, , అన్నారం, చించోలి గ్రామాల పరిధిలో గత రాత్రి కురిసిన అకాల వర్షం, వడగండ్ల తో నష్టపోయిన పంటలను ఉదయం పరిశీలించిన మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, వ్యవసాయ, రెవిన్యూ శాఖ అధికారులు, రైతులతో కలిసి పొలాలను పరిశీలించిన పోచారం పంట నష్టపోయిన రైతులను ఓదార్చారు.జరిగిన పంట నష్టం సంఘటనను ఫోన్ ద్వారా కామారెడ్డి జిల్లా కలెక్టర్, నిజామాబాద్ జిల్లా కలెక్టర్ లకు వివరించిన పోచారం బాన్సువాడ నియోజకవర్గంలో నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం నుండి సహాయం అందించాలని కోరారు.రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే క్షేత్ర స్థాయిలో పర్యటించి పంట నష్టం వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదికను పంపించాలని సూచించారు.అదేవిధంగా బాన్సువాడ నియోజకవర్గంలో యాసంగి వరి ధాన్యం కోతలు మొదలైనందున తక్షణమే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు. ఆయన వెంట స్థానిక బారాస ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, ఉన్నారు.

# రత్నం రాములు కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నేతలు



టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు బురుద గూడెం నకు చెందిన రత్నం రాములు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, ఆదివారం రాములు దశదినకర్మకు బిజెపి నేతలు హాజరై, రాములు మృతికి సంతాప తెలుపుతూ, ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులర్పించి, రాములు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్య క్రమంలో బిజెపి పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి గోమాస శ్రీనివాస్, బిజెపి నాయకులు రాంటెంకి దుర్గారాజ్, రాంటెంకి పోశం, గోనె కైలాసం తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ అసోసియేషన్ ను అభినందించిన ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాగారంలో గల రాజారామ్ స్టేడియం వాకర్ అసోసి యేషన్ నూతన కార్యవర్గాన్ని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ గుప్తా అభి నందించారు. నాగారం లోని రాజారామ్ స్టేడియం వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన నూతన కార్యవర్గ ఎన్నికల్లో మఠం రవి అధ్యక్షులుగా గెలుపొందారు. అదే విధంగా ఉపాధ్యక్షుడిగా దీపక్, ఈశ్వర్ కార్యదర్శిగా, గంగాధర్ అకౌంటెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. వీరిని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తన కార్యాలయంలో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మఠం పవన్, ఆనంద్, గిరి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (18-03-24)f_times of varha main (13-2).qxd 3/18/2024 6:20 AM Page 4



## తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ గా కాసుల బాలరాజ్ నియామకం

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:



తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ గా బాన్సువాడ నియోజకవర్గం కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత, పలుమార్లు ఎమ్మెల్యేకు పోటీ చేసి ఓటమికి గురై, అధిష్టానం నిర్ణయాన్ని శిరోధైర్యంగా భావించి, ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వనప్పటికీ ధైర్యంగా ఉండి, పార్టీ గెలుపునకు తన వంతు కృషి చేసిన బీసీ నేత కాసుల బాలరాజుకు తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ గా కాంగ్రెస్ ప్రభుత్వం నియమించింది . సుదీర్ఘ కాలంగా పార్టీ కోసం కష్టపడి ప్రజల్లో ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందిన కాసుల బాలరాజుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎన్నో రోజుల తర్వాత న్యాయం చేసిందని ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు, చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా పటికి కాసుల బాలరాజ్ కు సంపూర్ణ స్థాయిలో న్యాయం జరగడం పట్ల ఆయన అభిమానులు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి న్యాయం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. తన కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన, మన, ధన ,రూపేనా శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. తన నియమకానికి విశేష కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్టానానికి, ముఖ్య నాయకులకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా తన తరపున, బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకుల, తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు, తెలియజేశారు.

## శ్రీ సాయి తేజస్వి ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

హయత్ నగర్ డివిజన్ సూర్య నగర్ కాలనీ రోడ్ నెంబర్ 4 కుంట్లూర్ రోడ్ లో ఆదివారం శ్రీ సాయి తేజస్వి పాలీ క్లినిక్ డయాగ్నొస్టిక్ సెంటర్ ఫార్మసీ ఆధ్వర్యంలో శ్రీ సాయి తేజస్వి పాలి క్లినిక్ మేనేజింగ్ డైరెక్టర్ వీరస్వామి గౌడ్ పర్యవేక్షణలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ గుత్తా శశిధర్ రెడ్డి బిఎండి(బోన్ మినరల్ డెన్సిటీ) షుగర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరం వద్దకు సూర్య నగర్ కాలనీ వాసులే కాకుండా సమీప ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో విచ్చేసి ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎండి వీరస్వామి గౌడ్ మాట్లాడుతూ శ్రీ సాయి తేజస్వి పాలి క్లినిక్ లో కీళ్ల నొప్పులు మోకాళ్ల నొప్పులు అరుగుదల వల్ల వచ్చే నొప్పులు బీపీ థైరాయిడ్ షుగర్ అంటు వ్యాధుల జ్వరం సాధారణ చాతి సమస్యలు మూత్రంలో మంట తలనొప్పి రక్తపిరేచనాలు మరియు అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులకు అందరికీ అందుబాటు ధరల్లో మెరుగైన వైద్యం అందించడం తమ ప్రత్యేకత అన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం దంపతులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం తిమ్మాపూర్ గ్రామ శివారులోని "తెలంగాణ తిరుమల దేవస్థానం (టీటీడీ) నవమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం జరిగిన "శ్రీలక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి" వారి కళ్యాణ మహోత్సవంలోలి కుటుంబ సభ్యులు, పాలకమండలి సభ్యులు, భక్తులతో కలిసి పాల్గొన్న ఆలయ ధర్మకర్త, మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి-పుష్ప దంపతులు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పోచారం ప్రేమల-శంబురెడ్డి తో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, మాత స్వాములు, భక్తులు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

## జాజిరెడ్డిగూడెం సంఘ బంధం-2 అధ్యక్షురాలి ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం



జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని సంఘబంధం-2 అధ్యక్షురాలుగా కాగితాల కరుణ శ్రీ ని ఎన్నుకోవడం జరిగింది. అలాగే ఉపాధ్యక్షురాలుగా వంగూరి కవిత, కార్యదర్శిగా తడకమల్ల నాగమణి, కోశాధికారిగా నిమ్మల భవాని,సంయుక్త కార్యదర్శిగా కుంభం విజయ ని ఓట్లు వేసి ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కరుణశ్రీ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియ జేశారు. సంఘబంధం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి జూన్ 6 వరకు అమలులో ఉంటుంది

**భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో 18,00,398 ఓటర్లు**

**ఎన్నికల ప్రవర్తన నియమావలి ఉల్లంఘన ఫిర్యాదు నెంబర్ 1950**

**ఎన్నికల శాంతియుత నిర్వహణకు ప్రజలు రాజకీయ పార్టీలు సహకరించాలి**

**యాదాద్రి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే. జండగే పిలుపు**



టైమ్స్ ఆఫ్ వార్త యాదాద్రి

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు సెగ్మెంట్లలో 18,00,398 ఓటర్లు కలిగి ఉన్నారని, అందులో 89,47,89 మహిళా ఓటర్లు కాగా, 90,04,789 పురుష ఓటర్ల తో పాటు 78 ఇతర ఓటర్లు కలిగి ఉన్నారని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు జే జండగే తెలిపారు. జరగబోవు పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సజావుగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన వారు ప్రభుత్వంతో సహకరించాలని కోరారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సంబంధించి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ నాటి నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని, మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని అన్నారు, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేసేవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సువిధ పోర్టల్ ద్వారా రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు సమావేశాలు నిర్వహించుకునేందుకు అనుమతులిస్తామని, ముందుస్తు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని తెలిపారు, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని స్పష్టం చేశారు. రాచకొండ భువనగిరి డిసిపి సతీష్ చంద్ర మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం భువనగిరి పరిధిలో 23 పోలీస్ చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని, సి ఆర్ పి ఎఫ్ బలగాలతో పాటు ఏ ఆర్ పోలీసులతో చెక్పోస్టులు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన పై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో స్టాటిస్టికల్ సర్వేలెన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందాలు పని చేస్తాయని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అతిక్రమణలపై ఫిర్యాదులను 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, "సి" విజిల్ యాప్ ద్వారా చేయవచ్చని, ఫిర్యాదుల స్వీకరించేందుకు కంట్రోల్ రూము ఏర్పాటు చేస్తున్నామని, సి -విజల్ యాప్ లో చేసిన ఫిర్యాదును 100 నిమిషాలలో చర్యలు తీసుకుంటారని తెలిపారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పెట్రోల్ బం క్ మొదలైన పబ్లిక్ ప్లేసులలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగిస్తామని తెలిపారు. జిల్లాలో కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ ఫోన్ నెంబర్, పేరు తప్పనిసరిగా పేర్కొనాలని తెలిపారు. ఎగ్జిట్ పోల్స్ పై నిషేధం ఉన్నందున ఎవరూ నిర్వహించరాదని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి. బెన్ షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ ఎన్నికలవిభాగం డిప్యూటీ తహసిల్దార్ సురేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ విద్యార్థులపై సైకో బ్లడ్‌తో దాడి..

**క్రిమినల్ కేసు నమోదు.. పట్టణ సీఐ సురేష్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి







భువనగిరి పట్టణం బహార్ పేటకు చెందిన మోడీ అనే స్టీల్ వెల్డింగ్ కార్మికుడు గంజాయి మద్యం మత్తులో అకారణంగా ఇద్దరు మైనర్ విద్యార్థులపై బ్లేడుతో దాడి చేయడంతో మెడ భాగంలో స్వల్ప గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న పట్టణ పోలీసులు హౌసింగ్ బోర్డ్ కాలనీకి వెళ్లి మద్యం మత్తులో ఉన్న నిందితుడిని అదుపులో తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే వలిగొండ మండలం కేంద్రానికి చెందిన యాస్విన్ (8వ తరగతి), రెబ్బిన్( 7వ తరగతి) వలిగొండ కేంద్రాల్లోని ప్రైవేట్ పాఠశాలలో విద్యాభ్యసిస్తున్నారు. భువనగిరి సింగన్నగూడెం కాలనీలో వాళ్ళ మేనమామ ఇంటికి వచ్చారు. సమీపంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలోని కిరణం షాపులో తంసపులో ఇతర వస్తువులు కొనుగోలు సమయంలో మద్యం మత్తులో ఉన్న యువకుడు మునీర్ బ్లడ్ తో గొంతు పై దాడి చేశారు. అదృశ్యవశాత్తు మెడ పై స్వల్ప గాయాలు కావడంతో వారు ఎవరు బ్రతికి పోయారు. షాప్ వద్ద ఉన్నవారు టౌన్ పోలీసులకు తెలపడంతో మద్యం మత్తులో ఉన్న యువకుడ్ని అదుపులో తీసుకొని స్టేషన్కు తరలించారు. గాయాల పాలైన విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు క్రిమినల్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సిఐ సురేష్ కుమార్ తెలిపారు.

## అకాల వర్షానికి ఇల్లు కోల్పోయిన గుడిసె వాసులను ఆదుకోవాలి

**ఇళ్ల స్థలాల సాధన కమిటీ అధ్యక్షుడు ధ్యారంగుల కృష్ణ**

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రాత్రి కురిసిన భారీ వర్షానికి, ఈదురు గాలులకు నిజామాబాద్ నగరంలోని అభయ హస్తం కాలనీ లోని గుడిసెలు కూలిపోయి గుడిసవాసులు నిరశ్రాయులు అయ్యారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ఇళ్ల స్థలాల సాధన కమిటీ అధ్యక్షుడు ధ్యారంగుల కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ ప్రాంతాన్ని ఇల్లు, ఇళ్ల స్థలాల సాధన కమిటీ అధ్యక్షులు ధ్యారంగుల కృష్ణ, ఐఎఫ్టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ సందర్శించారు. ఈ సందర్భంగా ధ్యారంగుల కృష్ణ మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలోని దుబ్బా ప్రాంతంలో గల అభయ హస్తం కాలనిలో 250 కుటుంబాలు ఏడాదిన్నర కాలంగా నివాసం ఉంటున్నాయని, ప్రకృతి విపత్తు వల్ల నిర్మించుకున్న ఇండ్లు ధ్వంసం అయ్యాయని, వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ఆరు గ్యారంటీలో భాగంగా ఇండ్ల పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల స్థలాల ప్రజలు మునవార్, రాజన్న, నర్సింగ్, సావిత్రి, తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని సన్మానించిన డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డిని రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ గా నియమించినందుకు గాను మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని ఆయన మర్యదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నివాస గృహంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు మర్యాదపూర్వకంగా కలిశారు. మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా వ్యవహరిస్తూ ఆయన సేవలను గుర్తించి చైర్మన్ హోదా కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞత పూర్వకంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, అంతిరెడ్డి రాజిరెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## రాత్రి కురిసిన భారీ అకాల వర్షాలకు నేలకొరిగిన పంట

**పరిశీలించిన బాన్సువాడ మండల నాయకులు దొడ్ల వెంకట్ రామ్ రెడ్డి ..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మండలం నాగారం, కొల్లూరు గ్రామ పరిధిలో రాత్రి కురిసిన భారీ వడగండ్ల వానకు నేలకొరిగిన పంటపొలాలను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన బాన్సువాడ మండల నాయకులు దొడ్ల వెంకట్ రామ్ రెడ్డి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు. కొన్ని ప్రాంతాలలో వారి కోతలు ప్రారంభమైతున్న సందర్భంగా రైతులకు నష్టం వాటిల్లకుండా ప్రభుత్వమ్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అశోక్, వినోద్, సొసైటీ డైరెక్టర్లు సాయిలు, నరసింహ గోండ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయి గొండ, సీనియర్ నాయకులు దుర్గా రెడ్డి, మాజీ సర్పంచులు తుకారాం, రాచప్పా, నాయకులు బస్వంత్, తదితరులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (18-03-24)f_times of varha main (13-2).qxd 3/18/2024 6:20 AM Page 5



# ఎన్నికల ప్రచార సభలకు ముందస్తుగానే అనుమతి తీసుకోవాలి

**48 గంటల ముందు సువిధ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికే అనుమతి**

**రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 వరకు లవ్ స్పీకర్లు నిషేధం**

**కుల మతం, ప్రాంతీయ అంశాలను ప్రస్తావిస్తూ విద్వేషాలు చెలరేగేలా వ్యాఖ్యలు చేయడం నిషేధం**

**ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, తప్పుడు ప్రచారాలు చేస్తే చర్యలు**

**రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్, సీ.పీ సూచన**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు, ఇతర కార్యక్రమాల కోసం ముందస్తుగానే దరఖాస్తు చేసుకుని అనుమతి పొందాల్సి ఉంటుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్, సీ.పీలు



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో ఓటింగ్ శాతం పెరిగేలా రాజకీయ పార్టీల తరపున కృషి చేయాలని కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందన్నారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు, అభ్యర్థులకు ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు అందిస్తామని, అయితే కనీసం 48 గంటల ముందు సువిధ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు. మతం, కులం, ప్రాంతీయ అంశాలను ప్రస్తావిస్తూ విద్వేషాలు చెలరేగేలా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాల్లో, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ప్రచారం నిర్వహించరాదని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎం.సి.సి, సర్వేలెన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందాలను, ఎం.సీ.ఎం.సీ కమిటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజిల్ యాప్ ద్వారా చేయవచ్చని సూచించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పెట్రోల్ బంక్ తదితర పబ్లిక్ ప్లేస్ లలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, దీనిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన రేట్ చార్ట్ ప్రకారం ఎన్నికల వ్యయాన్ని లెక్కించడం జరుగుతుందన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ ఐ.ఏ.ఎస్ కిరణ్మయి, ట్రైనీ ఐ.పీ.ఎస్ చైతన్య రెడ్డి, అదనపు డీసీపీ కోటేశ్వర్ రావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని రూమ్ నెం.28 లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ)ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తో కలిసి ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి పనితీరుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనలు వంటి వాటిని సకాలంలో ఆమోదిస్తూ, మంజూరు చేయాలని సూచించారు. శాటిలైట్ ఛానెల్స్ లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని అన్నారు. వార్తా పత్రికలు, ఈ-పేపర్‌లు, టెలివిజన్ ఛానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియా, మూవీ హౌస్‌లు, సంక్షిప్త సందేశాలు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసిఎంసి నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాల్సి ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టిసారించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేసారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ ఐ.ఏ.ఎస్ కిరణ్మయి, ట్రైనీ ఐ.పీ.ఎస్ చైతన్య రెడ్డి, అదనపు డీసీపీ కోటేశ్వర్ రావు, జిల్లా పౌర సంబంధాల అధికారిణి ఎన్. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల పర్యవేక్షకుడు పవన్, సిబ్బంది పాల్గొన్నారు.

# అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న కంపెనీలపై చర్యలు తీసుకుంటాం..**

**బీఆర్ఎస్ ప్రభుత్వం కో అపరేటివ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది**

**పంట భీమా విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. శనివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన పంటలను బోధన్, సాలూర మండలాలలోని సాలూర క్యాంప్, కొప్పర్తి క్యాంప్, జాడీ, నాగన్ పల్లి గ్రామాలలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ తో కలిసి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పర్యటించారు. నేల కొరిగి, దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. వరి 150 ఎకరాలు, మొక్క జొన్న 300 వందల ఎకరాలకు పైగా పంట నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కో అపరేటివ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆయన మండిపడ్డారు. పంట భీమా విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని రైతుల ఉసురు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావ్ లకు తగులుతుందని దుయ్యాబట్టారు. నకిలీ విత్తనాలు మిక్సింగ్ చేసి రైతులకు విక్రయిస్తున్న అడ్వాంటర్ కంపెనీ వారు వివరణ ఇవ్వాలని, లేదంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రికి ఫిర్యాదు చేస్తామన్నారు. సంబంధిత వ్యవసాయ అధికారులు గెట్టు గెట్టుకు తిరిగి అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ డెలిగేట్ గంగాశంకర్, సొసైటీ చైర్మన్



మందర్న రవి, మున్సిపల్ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి,నాగేశ్వరరావు,గణపతి రెడ్డి, నాయకులు అల్లే రమేష్, సతీష్, రవి,శంకర్,నరేష్, తదితరులు ఉన్నారు.

# మున్నూరు కాపు నూతన కార్యవర్గం సంఘ అభ్యున్నతకి కృషి చేయాలి

**నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎంపీ ధర్మపురి అరవింద్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సమాజానికి దిశా నిర్దేశం చేయడంలో మున్నూరు కాపులు ముందు ఉంటారని ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ అన్నారు. నిజామాబాద్ నగరంలోని శివాజీనగర్ లో గల మున్నూరు కాపు కళ్యాణ మండపంలో నిర్వహించిన 7 తర్పల మున్నూరు కాపు సంఘం శివాజీ నగర్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమానికి ఎంపీ ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ గుప్తా, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గం చే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ రాజకీయాల్లో కూడా మున్నూరు కాపులు చురుకుగా ఉ ఒటారని తెలిపారు. రాజ కీయాల్లో మున్నూరు కాపు వర్గానికి ఆయన తండ్రి చేసిన సేవలను గుర్తు చేశారు. నిజామాబాద్ నగరంలో 5 తర్పలకు మున్నూరుకాపు సంఘానికి నా వంతు సహకారంగా ఎంపీ నిధులు సమకూర్చానని, మిగతా తర్పలకు కూడా నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఎంపీగా తాను జిల్లా అధ్యక్షుడిగా దినేష్ కులాచారి కూడా మున్నూరు కాపు ముద్దుబిడ్డలే అని ఈ సంద ర్భంగా గుర్తు చేశారు. ప్రపంచానికే దిక్సూ చిగా నిలిచిన ప్రధాని మోదీ కూడా బీసీ వర్గానికి చెందిన వారని గర్వంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బంటు బలరాం, నర్సింలు, రామర్తి గంగాధర్, సిర్ప లింగం, మున్నూరు కాపులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రెడ్డిల ఆకాంక్షను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

**రెడ్డి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి**

**రెడ్డి ఐక్యవేదిక ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రెడ్డిల ఆకాంక్ష నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు, రాష్ట్ర మంత్రి మండలికి రెడ్డి ఐక్యవేదిక తరపున రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్డి ఐక్యవేదిక తాడ్వాయి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎర్రపహడ్ లో జరిగిన కార్యక్రమానికి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలం నుంచి రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సంతోష్ రెడ్డి సారధ్యంలో అనేక రకాల ఉద్యమాలు చేస్తూ గతంలో ఉన్న ప్రభుత్వాలకు వినతి పత్రాలు సమర్పిస్తూ మా పేద రెడ్డిల భవిష్యత్తు కోసం ఉద్యమాలు చేస్తూనే ఉన్నాం అన్నారు. కనీసం రెడ్డి సంఘాలను కలవకుండా కాలయాపన చేసి మా పేద రెడ్డి వర్గాలను పరిగణలో కూడా తీసుకోలేదు వాపోయారు. అయితే 2017 సంవత్సరంలో మేడ్చల్ లో జరిగిన రెడ్డి గర్జన సభకు ముఖ్య అతిథిగా హాజరై రెడ్డి ముఖ్యమంత్రి అయితే రెడ్డిలకు అధికారం వస్తే తప్పకుండా పేద రెడ్డిల కోసం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తా అని చెప్పి ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన తర్వాత రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ మంత్రిమండలిలో ఆమోదం తెలిపి మా పేద రెడ్డిల పక్షాన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి మండలకి రెడ్డి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి రెడ్డి కుటుంబం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అన్నారు. రెడ్డి ఐక్యవేదిక చేస్తున్న పోరాటంలో పాలుపంచుకున్న జిల్లా, రాష్ట్ర%శీ%లో ఉన్న రెడ్డి అక్కచెల్లెళ్లకు, అన్నదమ్ములకు పేరుపేరునా హృదయపూర్వకంగా అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నర్సారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బొక్క ప్రతాప్ రెడ్డి, ఎంపీటీసీ జలంధర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బద్దం కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన వరి పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి....



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల వ్యాప్తంగా శనివారం రాత్రి భారీగా కురిసిన అకాల వర్షానికి రైతులు వేసిన పంటలు నేలకొరిగి అపారమైన నష్టం వాటిల్లింది. విషయం తెలుసుకున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఎడపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించి నేలకొరిగిన, నీటమునిగిన పంటలను ఆయన పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు ఆందోళన చెందవద్దని అన్ని విధాలుగా రైతులను అదుకునే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. నష్టం జరిగిన పంటలను పరిశీలించి ఎంత వరకు నష్టం జరిగిందని పంటనష్టం అంచనా వేసి నివేదిక పంపాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. పంట చేతికి వచ్చిన తరుణంలో వానతో అపార నష్టం వాటిల్లిందని రైతుల లబోదిబోమంటున్నారు. ఆరుగాలం ఎంతో కష్టపడి పెట్టుబడి పెట్టి పండించిన పంటలు భారీ వర్షానికి నెల కొరగడంతో మొలకలు వచ్చే పరిస్థితి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే తమను ఆదుకోని నష్ట పరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు. ఎమ్మెల్యే వెంట డిసిసి జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హుందన్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు దొడ్ల రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎడపల్లి మండల అధ్యక్షుడు పులిశ్రీనివాస్, సినీయర్ నాయకులు బిళ్ళ రామ్మోహన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఇరంటి లింగం, రైతులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎడపల్లి మండలంలో 930ఎకరాల పంట నష్టం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలో శనివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి ఎడపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో సుమారు 930ఎకరాల్లో వరిపంట నష్టం జరిగినట్లు అంచనా వేశామని మండల వ్యవసాయ అధికారి సిద్ది రామేశ్వర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సూచన మేరకు ఆదివారం ఆయన మండలంలోని ఆయా గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పంటలను ప్రత్యక్షంగా పరిశీలించి జరిగిన పంటనష్టంను గ్రామలవారిగా నమోదు చేశారు. ఠాణాకలాన్ గ్రామంలో 360ఎకరాలు, జైతపూర్ లో 115 ఎకరాలు, జమ్లంలో 140 ఎకరాలు, పోచారంలో 70 ఎకరాలు, ఎడపల్లిలో 95 ఎకరాలు, ఇబ్రహీంపట్నం శివారులో105 ఎకరాలు, అంబం గ్రామంలో 15, కుర్ణపల్లి గ్రామంలో 30ఎకరాల వరిపంట నష్టం వాటిల్లిందని అంచనా వేశామని నివేదికలు జిల్లా అధికారులకు నివేదించనున్నట్లు ఏవో సిద్దిరామేశ్వర్ తెలిపారు. ఆయన వెంట ఏఈఓలు, రైతులు, తదితరులు ఉన్నారు.

# గాలివానకు ఎగిరిపోయిన ఇంటి పైకప్పు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



శనివారం రాత్రి కురిసిన భారీ గాలి వానకు ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ గ్రామానికి చెందిన అశోక్ అనే ఆటో డ్రైవర్ ఇంటి పై కప్పు రేకులు ఎగిరిపోయాయి. అకాల వర్షంతో ఇంటి పైకప్పు రేకులు ఎగిరిపోవడంతో ఇంట్లో వస్తువులన్నీ వర్షానికి తడిసిపోవడంతో వారు రోడ్డున పడ్డారు. గత సంవత్సరం సైతం ఇలాగే భారీగా కురిసిన వర్షానికి ఇంటి పైకప్పు ఎగిరిపోయిం దని, ఇప్పుడు రెండోసారి వర్షం తమను వీధిపాలు చేసిందని అశోక్ భార్య వాపోయారు. తాము రోజు కూలీ చేస్తేనే ఇల్లు గడుస్తుందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.



TIMES OF VARTHA (18-03-24)f_times of varha main (13-2).qxd 3/18/2024 6:20 AM Page 6



# బస్టాండ్ నుంచి రైల్వే స్టేషన్ మధ్య నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

**మహిళలే నేరాలకు పాల్పడుతున్నట్లు సుపీ దృష్టికి వచ్చింది**

**అక్రమంగా వాహనాలు పార్కింగ్ చేస్తే సీజ్**

**ఈ ప్రాంతాల్లో మఫ్టీలో పోలీసు లకు ప్రత్యేక విధులు**

**నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ వెల్లడి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ నుంచి రైల్వే స్టేషన్ మధ్య జరుగుతున్న నేరాలపై నిజామాబాద్ పోలీస్ బాస్ ప్రత్యేక దృష్టిని సారించారు. ఇప్పటికే ఎప్పటినుంచో ఈ ప్రాంతంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్న ఈ విషయం జనాలకు తెలిసిందే. అయితే దీనిపై ప్రత్యేక దృష్టిని సారించి దీనిని పూర్తిగా నిర్మూలించడంతోపాటు అలాంటి వారిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని ఆ నేరాలను నియంత్రించేందుకు ఆయన ప్రత్యేక కార్యచరణకు శ్రీకారం చుట్టారు. నిజామాబాద్ టౌన్ పరిధిలోని ఆర్.టి.సి బస్టాండ్, రైల్వే స్టేషన్ ప్రాంతాలలో ఈ మధ్యకాలంలో వ్యభిచారం, దొంగతనాలు, స్నాచింగ్ లు ఎక్కువగా జరుగుతున్నాయని ఇందులో భాగంగా ఇటీవల ఒక హత్యకేసు నమోదు కావడం జరిగిందని, నేరాలు ఎక్కువగా జరుగుతున్న నేపధ్యంలో నేరాల నియంత్రణ కోసం నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవర్ ఆర్.టి.సి బస్టాండ్, రైల్వే స్టేషన్ ప్రాంతాలను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఈ చుట్టుప్రక్కల ప్రాంతాలలో ఆర్.టి.సి బస్టాండ్, రైల్వేస్టేషన్ ప్రాంతాలలో వ్యభిచారం నిర్వహణ, మనుషులను డైవర్షన్ కు గురిచేసి దొంగతనాలు, వస్తువులను పట్టుకొని గుంజుకొని పోవడం, గొలుసు దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్న సంఘటనలపై ఆయన కట్టుదిట్టమైన చర్యలు చేపట్టనున్నారు. ఈ కేసులు ఎక్కువగా మహిళలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, అందుకోసం ఈ నేరాల నియ%శీ%త్రణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందుకోసం ఆర్.టి.సి బస్టాండ్ నుంచి రైల్వే స్టేషన్ వరకు గల రోడ్డు మార్గంలో ప్రత్యేక పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి గుర్తించబడిన ఆటోస్టాండ్స్, ద్విచక్ర వాహనాలు, కార్ల పార్కింగ్ స్థలాలలో మఫ్టీ డ్రెస్ లో ( సివిల్ డ్రెస్ ) పోలీస్ సిబ్బందిని ఏర్పాటుచేస్తున్నాట్లు పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తెలిపారు. ఈ మార్గంలో అక్రమంగా వాహనాలు పార్కింగ్ చేసినట్లయితే అట్టి వాహనాలను సీజు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ మార్గంలో రోడ్డు ఆక్రమణ చేసే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీని ప్రకటించాలి

**వంశీ యువసేన పట్టణ నాయకులు శశిధర్**

టైమ్స్ ఆఫ్ వార్త,మందమర్రి:



జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా దివంగత కాకా వెంకటస్వామి మనమడు, చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీకృష్ణ కు ఇవ్వాలని పట్టణ యువజన కాంగ్రెస్ నాయకుడు,గడ్డం వంశీ యువసేన సభ్యుడు చిప్పకుర్తి శశిధర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు.ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడాతూ,పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు అయిన మంథని,చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల, రామగుండం పెద్దపల్లి,ధర్మపురిల లోని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ నుండి పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ సీటు గడ్డం వంశీకృష్ణ కు కేటాయిస్తే ఆయన భారీ మెజార్టీతో గెలుస్తాడని, వంశి అభ్యర్థిత్వానికి మద్దతుగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హై కమాండ్, పార్టీ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంఛార్జి దీపదాస్ మున్షీ లు వంశీ కి ఎంపీ సీటు కేటాయించాలని కోరారు. రాష్ట్ర, దేశ రాజకీయాలు ఏలిన రాజకీయ కురవృదుడు,మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా) నుండి మొదలుకొని నేటి చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి లు పేద ప్రజల కోసం ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. సింగరేణి 400 కోట్లు అప్పులతో మూత పడే సమయంలో కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి,రుణాన్ని మాఫీ చేయించిన ఘనత కాకా వెంకటస్వామికి దక్కుతుందని,అదేవిధంగా బొగ్గు గని కార్మికులకు పింఛన్ అమలులో వెంకటస్వామి కృషి మరువలేనిదని తెలిపారు. జైపూర్ విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్స్ ఏర్పాటులో , ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో,రామగుండం యూరియా ఎరువుల కర్మాగారం ఏర్పాటుకై 10 వేల కోట్ల రూపాయల రుణమాపి చేయించిన ఘనత కాకా వెంకటస్వామి కుటుంబానికి దక్కుతుందని వివరించారు.కాకా కుటుంబం అధికారంలో లేకున్నా, రైతులు ఎరువుల కోసం పడుతున్న ఇబ్బందులను తీర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి 6వేల కోట్లతో ఎరువుల కర్మాగారాన్ని పునఃప్రారంభింపజేశారని గుర్తు చేశారు.మహా నేత కాకా వెంకటస్వామి ని స్ఫూర్తిగా తీసుకొని, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీకి ముందుకు వస్తున్న వంశీని భారీ మెజార్టీ తో గెలిపించి, పెద్దపల్లి పార్లమెంట్ ను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు.

# దేశాయిపేట మాజీ సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం దేశాయి పేట్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మండలం మహిళా అధ్యక్షురాలు మాజీ సర్పంచ్ భూ నేకర్ జ్యోతి ప్రకాష్ ఆదివారం వ్యాపారవేత మొహరిల్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్‌ను కలిసిన ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన కాసుల బాల్రాజును ఆదివారం ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు మారుశెట్టి హన్మండ్లు మాట్లాడుతూ చైర్మన్గా ఎన్నికైన కాసుల బాలరాజును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు పూలమాలతో సన్మానించామన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరామన్నారు. బాన్సువాడ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాసుల బాలరాజుకు చైర్మన్ పదవిని అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పెద్దలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోటగిరి సతీష్ గౌరవ అధ్యక్షులు ఎర్రవట్టి పోచిరాం, జర్నలిస్టులు, తదితరులు, ఉన్నారు.

# ఏ. ఎస్. ఆర్. ఫౌండేషన్ చైర్మన్ మొహరిల్ శ్రీనివాసరావు ఎంపిక...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలోని రోడ్డు భవనాల అతిథి గృహంలో ఏ. ఎస్. ఆర్. బాన్సువాడ ఫౌండేషన్ చైర్మన్గా ప్రముఖ వ్యాపారవేత్త మొహ రిల్ శ్రీనివాసరావును ఫౌండేషన్ సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మొహరీల్ శ్రీనివాసరావును ఫౌండేషన్ సభ్యులు శాలువా, ఫోటోతో, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏ .ఎస్. ఆర్. ఫౌండే షన్ వ్యవస్థాపకులు అయ్యల సంతోష్ కుమార్ తో పాటు ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

# వార్షిక పరీక్షల్లో భయాందోళన పోగొట్టేందుకే ప్రతిభ పరీక్ష

**ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి మహేష్**

**ముఖ్య అతిథులుగా హాజరై బహుమతులు అందజేసిన సిఐ నరహరి, ఎంఈఓ రామారావు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




వార్షిక పరీక్షలు సమర్పిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు ఎంతో ఆందోళన చెందుతూ ఉంటారని అటువంటి ఆందోళనను దూరం చేసేందుకే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రతిభ పరీక్ష నిర్వహించి వారికి బహుమతులు అందజేసి ప్రోత్సహిస్తున్నామని ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి మహేష్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో గత నెల 25వ తేదీన నిర్వహించిన పదవ తరగతి ప్రతిభ పరీక్షలో మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందన సభ పేరుతో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష నిర్వహించి వారిలో ఉన్న భయాందోళన తొలగిస్తూ వార్షిక పరీక్షల్లో ఉన్నతమైన మార్కులు సాధించే రకంగా అభినందన సభ నిర్వహించి వారిని ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. అలాగే ఈ సంవత్సరం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి ప్రతిభ పరీక్షను నిజామాబాద్ నగరంలో దాదాపు 1200 మంది విద్యార్థులు, 23 పాఠశాలల విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారని, అందులో 30 మంది వరకు బహుమతులకు ఎంపికయ్యారని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి రామారావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ నరహరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ నరహరి మాట్లాడుతూ రానున్న పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు భయాందోళనలు వదిలి ప్రశాంతతతో పరీక్షలు రాసి ఉత్తమ మార్కులు సాధించాలని అన్నారు. అలాగే ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని సృజనాత్మకతను వెలికి తీసే కార్యక్రమాలు చేయడం అభినందనీయమని తెలియజేశారు. అలాగే మండల విద్యాశాఖ అధికారి రామారావు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు పోరాడుతూ విద్యార్థులకు ఎప్పటికప్పుడు ప్రతిభా పరీక్షలు వ్యాసరచన పోటీలు క్రీడాలు లాంటివి నిర్వహిస్తూ ఒక సంపూర్ణ విద్యార్థిగా ప్రతి ఒక్క విద్యార్థిని తీర్చిదిద్దే కార్యక్రమాలు నిరంతరం కొనసాగించడం చాలా మంచి విషయం అని కొనియాడారు. అదేవిధంగా పోరాటం ద్వారానే మార్పు సాధిస్తామని తెలియజేస్తూ రానున్న పదవ తరగతి బోర్డు పరీక్షల్లో ఉన్నత మార్కులు సాధించే రకంగా కృషి చేయాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు వేణు, గణేష్, సందీప్, నగర నాయకులు బాబురావు, ఆసిఫ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

2023-24 విద్యా సంవత్సరం 10వ తరగతి పరీక్షలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. బోధన్ మండల విద్యాధికారి పరిధిలో 2,962 మంది విద్యార్థులకు గాను 13 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి నాగ్ నాథ్ పేర్కొన్నారు. పట్టణంలో 10, మండలంలో 3 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. ఈ పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన వసతులు ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు సమయపాలన పాటించాలని సూచించారు.

# యోనో యాప్ పేరుతో సైబర్ మోసం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ కి చెందిన షేక్ సెహబాజ్ యోనో యాప్ పేరుతో సైబర్ మోసానికి గురయినట్లు పట్టణ సీఐ వీరయ్య తెలిపారు. వివరాల ప్రకారం ఫిర్యాదు దారు షేక్ షెహాబాజ్ మొబైల్ ఫోన్ కి యోనో ఎస్బీఐ రివార్డ్ పాయింట్స్ గురించి మెసేజ్ వచ్చిందని, అట్టి మెసేజ్ లో ఉన్న లింక్ ను అతను క్లిక్ చేయగా అందులో తన బ్యాంక్ అకౌంట్ నెంబర్, ఓటీపీ వివరాలు అడుగడంతో అందుకు తన బ్యాంక్ వివరాలు, ఓటీపీ వివరాలు చెప్పడం జరిగింది. వెంటనే భాదితుని అక్కౌంట్ లో ఉన్న 25,501రూపాయలు డబ్బులు డ్రా చేసినట్టు మెసేజ్ వచ్చిందని, దీంతో సైబర్ మోసానికి గురయినట్లు గ్రహించి ఆదివారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని సీఐ వీరయ్య తెలిపారు. భాదితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# జనహితమే మనహితం కావాలి

**చట్ట పరిజ్ఞానం విస్తృతం చేద్దామ్**

**జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా జడ్జి సునీత కుంచాల**

**న్యాయసేవలను సద్వినియోగం చేసుకోవాలి**

**పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్**

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ




సివిల్ దావాలను, రాజీ పడదగిన క్రిమినల్ కేసులను న్యాయార్థుల అభిమతం మేరకు రాజీ పద్ధతిన పరిష్కరించబడిమే న్యాయసేవ సంస్థ ప్రధాన లక్ష్యమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జిల్లాకోర్టు ప్రాంగణంలోని న్యాయసేవ సదన్ లో పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కక్షిదారులనుద్దేశించి ప్రసంగించారు. చట్ట పరిజ్ఞానం జన సామాన్యంకు మరింత చేరువ కావలసిన ఆవశ్యకత ఉన్నదన్నారు. ఒక న్యాయపరమైన వివాదం న్యాయస్థానంలో ఉన్నప్పుడు ఒకపక్షం రాజీకోసం ప్రయత్నిస్తే మారోపక్షాన్ని ఆ దిశగా కదిలించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. న్యాయసేవల చట్టం ద్వారా ఏర్పరచిన లోక్ అదాలత్ లను సంపూర్ణంగా వినియోగించుకోవాలని ఆమె కోరారు. సైబర్ నేరాలలో డబ్బును కోల్పోయిన బాధితులకు త్వరితగతిన తిరిగి వారి డబ్బులు ఇప్పించడానికి కోర్టులు తమ పరిధిలో పనిచేస్తు న్నాయని పేర్కొన్నారు. ప్రజాన్యాయ పీఠాలలో ప్రజాహితమే ఇమిడి ఉన్నదని జిల్లాజడ్జి తెలిపారు.

**లోక్ అదాలత్ విజయవంతానికి తమ వంతు ప్రయత్నాలుగా పోలీసు శాఖ... సిపి కల్మేశ్వర్**

పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్ ప్రసంగిస్తు లోక్ అదాలత్ ల విజయవంతానికి పోలీసుశాఖ తనవంతు ప్రయత్నాలు చేస్తున్నదని తెలిపారు. న్యాయసేవలను, పోలీసు సేవలను పరిపూర్ణంగా వినియోగించుకోవాలన్నారు. వ్యక్తుల మధ్య వ్యక్తిగత దూషణలు, కక్షలు తద్వారా జరిగే నేరాలు వ్యవస్థకు చేటు తెస్తాయని తెలిపారు. నేరరహిత సమాజానికి, శాంతియుత సహా జీవనానికి పౌర సమాజ తోడ్పాటు చాలా అవసరమని ఆయన అన్నారు. తెలిసి, తెలియక చేసిన చిన్న చిన్న నేరాలకు కోర్టులలో జారిమానా చెల్లించడంతో సరిపోతుందని కాని అంతకు మించిన నేరాలు రుజువైతే జైలే గతని తెలిపారు. అయిన చట్టం సమాజ విశాల ప్రయోజనాల కోసం, వ్యక్తుల మధ్య సఖ్యత కోసం, కొన్ని విషయాలలో మినహాయింపులు ఇచ్చి రాజీపడదగిన క్రిమినల్ నేరాలలో ఇరుపక్షాల ఆమోదం మేరకు రాజీపద్ధతిన కేసుల పరిష్కారానికి చట్ట అనుమతులు ఉన్నాయని విశదీకరించారు. లోక్ అదాలత్ కార్యక్రమంలో అదనపు జిల్లాజడ్జి కనకదుర్గ, న్యాయసేవ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బాబు, జూనియర్ సివిల్ జడ్జి కుష్భూ, గోపికృష్ణ, శ్రీనివాస్ రావు, నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆశ నారాయణ, అదనపు డిప్యూటీ పోలీస్ కమిషనర్ వెంకటేశ్వర్, నిజామాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ రాజా వెంకట రెడ్డి, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ యెండల ప్రదీప్, న్యాయసేవ సంస్థ సూపరింటెండెంట్ పురుషోత్తం గౌడ్, న్యాయవాదులు మానిక్ రాజు, రవి ప్రసాద్, అంకిత, రజిత, కృష్ణ గోపాల్ రావు, స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**లోక్ అదాలత్ అవార్డులు, బ్యాంకు చెక్కుల ఆందజేత..**

లోక్ అదాలత్ లో సివిల్ కేసులలో రాజీపద్ధతిన పరిష్కరించుకున్న కక్షిదారులకు లోక్ అదాలత్ అవార్డులు జిల్లాజడ్జి సునీత, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ అందజేశారు. మోటారు రోడ్డు ప్రమాద నష్ట పరిహార దావాలలో బాధితులకు బ్యాంకు చెక్కులను అందించారు.

# విశిష్ట మహిళా పురస్కారం అందుకొన్న మహిళకు సన్మానం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన మహిళలకు హైదరాబాద్ లో ఇటీవల విశిష్ట మహిళా పురస్కారం అవార్డులను అందజేశారు.ఈ క్రమంలో ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన పుష్ప అనే సేంద్రీయ వ్యవసాయం చేస్తున్న మహిళా రైతుకు ఈ అవార్డు దక్కింది.ఈమేరకు ఆమహిళా రైతును గ్రామస్తులు ఆదివారం శాలువలతో, పూలమలలతో సన్మానించారు.తమ గ్రామానికి చెందిన ఓ మహిళా రైతుకు ఇలాంటి గొప్ప పురస్కారం లభించడం అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. ఆంజనేయులు,రవి,రత్న,సరిదాస్, సంతోష్, సందీప్, తదితరులు ఉన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
18-03-2024


## అకాల వర్షానికి దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించిన కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం కిష్టాపూర్ గ్రామంలో శనివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి నేలకొరిగిన వరి పంటలను ఆదివారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంట నష్టం పై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు సంపూర్ణ స్థాయిలో న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తారని తెలిపారు. సంబంధిత అధికారులు నాయకులతో మాట్లాడి వెంటనే నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులున్నారు.



## పాఠశాల భవనం పైనుంచి దూకిన విద్యార్థిని..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని బోర్లమ్ క్యాంప్ గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని పరీక్షల భయంతో ఆదివారం పాఠశాల భవనం పై నుండి దూకడంతో తీవ్ర గాయాలు అవ్వడంతో పాఠశాల సిబ్బంది స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ప్రతిమ చికిత్స అందించి అనంతరం నిజామాబాద్ జిల్లా ఆస్పత్రికి బంధువులు తరలించారు. విద్యార్థి పరీక్షలకు భయాందోళనలకు గురుగాకుండా ఉండాలని ఉపాధ్యాయులు సూచిస్తున్న విద్యార్థులలో మార్పు రావడం లేదు. ప్రస్తుతం విద్యార్థిని ప్రాణానికి ఎలాంటి హాని లేదని, తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు కుటుంబీకులు తెలిపారు.

## నరేంద్ర చారి మహారాజ్‌ను దర్శించుకున్న ఎంపీ బీబీ పటేల్



టైమ్స్ ఆఫ్ వార్త – బిచ్కుంద

సమస్య సమాధాన్ కార్యక్రమంలో భాగంగా నరేంద్ర చార్య మహారాజ ఆశ్రమం లోనిన్న ,ఈరోజు భక్తుల సందర్శనార్థం జుక్కల్ మండలంలోని దోస్పల్లిలో ఉన్నారు. నరేంద్ర చారి మహారాజ్ ని ఈరోజు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బీబీ పటేల్ దర్శించుకున్నారు. భారతీయ జనతా పార్టీ నుండి ఎంపీగా పోటీ చేస్తున్నానని మీ ఆశీర్వాదం ఉండాలని కోరినారు. ఎంపీ బీ బి పటేల్ ని నరేంద్ర మహారాజ్ పూలదండతో సన్మానించారు. ఈయన వెంబడ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ,నరేంద్ర మహారాజు శిష్యులు పాల్గొన్నారు.

## ప్రజాశాంతి పార్టీ నేత కర్రోళ్ల మోహన్ కాంగ్రెస్‌లో చేరిక...

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని దేశాయి పేట్ గ్రామంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ నాయకుల సమావేశంలో పోచారం గ్రామానికి చెందిన జుక్కల్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన కరోల మోహన్ ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరేగా ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత, కాంగ్రెస్ నాయకులు మోహ రిల్ శ్రీనివాసరావు తో పాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## నేటి నుంచి ఎలక్షన్ కోడ్ అమలు

### ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త – సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి మండలం లో ఎన్నికల కొడురావడంతో ఎలక్షన్ అధికారి ఎమ్మార్వో ఎంపీడీవో ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ సెక్రటరీ సిబ్బంది పట్టణంలోని పలు వీధులలో మెయిన్ రోడ్లలో ఫ్లెక్సీలు, పలు పార్టీల జెండాలు, గోడల పై రాతలు గ్రామపంచాయతీ సిబ్బంది తొలగించడం జరుగుతుంది, మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో కుడా అదే విదంగా తీసి వేయాలని ఎంపీడీవో పంచాయతి కార్యదర్శులకు చెప్పడం జరిగిందన్నారు

# నా రాజకీయం చూపిస్తా!

(మొదటి పేజీ తరువాయి)..

### 'కేంద్ర ప్రభుత్వంతో, తెలంగాణ గవర్నర్ తమిళిసైతో

సామరస్య పూర్వకంగా ముందుకెళ్తున్నాం. వైబ్రంట్ తెలంగాణ మా లక్ష్యం. తెలంగాణ విజన్ -2050 ద్వారా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నాం. మా ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండడం ఖాయం. ప్రజలు ఆశీర్వదిస్తే మరో పదేళ్లు ఉంటాం. కానీ అభివృద్ధిని 2050 లక్ష్యంగా ప్లాన్ చేస్తున్నాం..' అని ముఖ్యమంత్రి తెలిపారు.



### సామాజిక న్యాయానికి మారు పేరుగా

'వందరోజుల్లో సామాజిక న్యాయానికి మారుపేరుగా పాలన సాగించాం. నలుగురు ఎమ్మెల్యేలు, ఇద్దరు రాజ్యసభ సభ్యులు, నలుగురు ప్రభుత్వ విప్‌లను నియమిస్తే అన్ని వర్గాలకు అవకాశం కల్పించాం. మంత్రుల్లో కూడా అన్ని వర్గాల వాళ్లు ఉన్నారు. త్వరలోనే సమాచార హక్కు కమిషనర్లను నియమిస్తా. గతంలో ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన వారిపై మేం చర్యలు తీసుకుంటున్నాం. ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ సామాజిక స్పృహ కలిగిన మంచి మిత్రుడు. టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ పదవి ఆయనకే ఇద్దామనుకుంటే తిరస్కరించారు. బీఆర్‌ఎస్‌తో కలిసేంత తప్పు చేయరు. కలిస్తే ఆయనే సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుంది.

### అనర్హులకు రైతుభరోసా ఇవ్వం

రైతుబంధు పథకాన్ని 5 ఎకరాల లోపు 62 లక్షల రైతులకు అందించాం. రైతుభరోసాను పకడ్బందీగా అమలు చేస్తాం. కొండలు, గుట్టలు, రోడ్లకు, కోటీశ్వరులకు, అనర్హులకు ఇవ్వం. అధికారులపై వ్యక్తిగత కక్ష సాధింపులు ఉండవు. హైదరాబాద్‌లోని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో చర్చించి జర్నలిస్టులందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కార నిర్ణయంతో వస్తే సంతకం చేస్తా..' అని రేవంత్ చెప్పారు. టీయూడబ్ల్యుజే ప్రధానకార్యదర్శి విరాహత్ అలీ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎం సీపీఆర్‌వో బోరెడ్డి అయోధ్యరెడ్డి పాల్గొన్నారు.

### తన్నీరు.. నువ్వు పన్నీరు కాదు

'200 యూనిట్ల ఉచిత కరెంటును అమలు చేస్తుంటే కొన్ని గంజాయి మొక్కలు మళ్లీ తమ పరిమళాలను వెదజల్లే ప్రయత్నం చేస్తున్నాయి. ఉచిత కరెంటుకు సబ్సిడీని ముందు చెల్లించిన తరువాతే వినియోగదారులకు జీరో బిల్లులు జారీ చేయాలని ఈఆర్‌సీ ఆదేశించింది. ఇంటి పేరులో తన్నీరు (తన్నీరు రంగారావు) ఉన్నంత మాత్రాన ఆయన పన్నీరు కాదు. ఈ గంజాయి మొక్కను కూడా పీకుతం. ఎక్కువ రోజులు ఆ కుర్చీలో ఉండవు. విద్యుత్ సరఫరా విషయంలో కొన్నిచోట్ల కావాలనే ఇబ్బందులకు గురి చేస్తున్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి వందల కోట్లు కాదు, వేల కోట్లకు చేరింది. అవినీతిపై రాజ్యాంగబద్ధంగా విచారణ జరిపించి చర్యలు తీసుకుంటాం. బతుకమ్మను కొందరు ప్లాస్టిక్ బతుకమ్మను చేశారు. ఎవరు ఉన్నా లేకున్నా బతుకమ్మ, బోనాల పండుగలు ఘనంగా జరుగుతాయి. ప్రైవేట్ చేతిలో ఉన్న ధరణిని ప్రభుత్వ సంస్థకు అప్పగించాం. ధరణి పోర్టల్‌ను ఫోరెన్సిక్ ఆడిట్ చేస్తే తప్ప అవినీతి జరిగిందా లేదా అనే విషయం బయటపడదు. తప్పులకు కారణమైన వారిని ఉపేక్షించం..' అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

## నేడు సుప్రీంకు కవిత

(మొదటి పేజీ తరువాయి)..

ప్రత్యేక రూంలో ఉంచిన అధికారులు, కవితను అక్కడికి తీసుకొచ్చారు. అనంతరం 40 నిమిషాల పాటు భేటీ జరిగింది. కస్టడీలో ఉన్న ఆమె ఆరోగ్య పరిస్థితి, అధికారులు వ్యవహరించిన తీరు, ప్రశ్నల వివరాలు, ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా అరెస్ట్ చేసి ఢిల్లీకి తీసుకువచ్చిన తొలిరోజు ఉదయం 3:30 ప్రాంతంలో కవితకు అన్ నేం ఇంజక్షన్ ఇచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఆ తర్వాత ఆమెకు హైబీపీ, ఈసీజీ అబ్ నార్మల్ గా వచ్చింది. దీంతో కస్టడీలో ఉన్న ఆమె ఆరోగ్యంపై తొలుత అనిల్, కేటీఆర్, హరీశ్‌రావులు ఆరా తీసారు. అనంతరం ధైర్యంగా ఉండాలని, న్యాయ సహాయం తీసుకుందామని భరోసా కల్పించారు. కస్టడీలో ఒంటరిగా ఉన్నానని ఆందోళన చెందవద్దని, కుటుంబం తన వెంట ఉందని ధైర్యం నింపారు. కవితతో భేటి అనంతరం మరోసారి అనిల్, కేటీఆర్, హరీశ్‌రావులు న్యాయ నిపుణులతో చర్చలు జరిపారు.

### న్యాయవాదులతో కేటీఆర్, హరీశ్ భేటీ

కవిత ఈడీ కస్టడీ నేపథ్యంలో ఆదివారం మధ్యహ్నాం కేటీఆర్, హరీశ్ రావు లు ఢిల్లీ వచ్చారు. కవితకు లీగల్ గా అందించాల్సిన సహాయంపై న్యాయ నిపుణులతో చర్చించారు. ఇందులో భాగంగా ప్రస్తుతం కవిత కేసు వాదిస్తోన్న సీనియర్ న్యాయవాది విక్రమ్ చౌదరిని ఆయన కార్యాలయంలో కలిసారు. కాసేపు చర్చల అనంతరం సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, ముకుల్ రోహిత్గిలు వర్చువల్ మోడ్ లో ఈ మీటింగ్ కు హాజరైనట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. సుమారు అరగంట పాటు సాగిన ఈ భేటిలో కవిత అరెస్ట్ పై న్యాయపరంగా ఎలా ముందకు వెళ్లాలని చర్చించినట్లు తెలిసింది. కవిత అరెస్ట్‌ను సవాల్ చేస్తూ సోమవారం(నేడు) సుప్రీంకోర్టు ను ఆశ్రయించే అంశంపై కూడా ఇందులో ఒక నిర్ణయానికి వచ్చారు. ఈ సందర్భంగా కస్టడీలో కవిత ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితులు, అధికారుల తీరును బెంచ్ దృష్టికి తీసుకెళ్లి, ఉపశమనం పొందేందుకు యోచిస్తున్నట్లు సమాచారం. ఒకవేళ సర్వోన్నత న్యాయస్థానంలో ప్రతికూల పరిస్థితులు ఎదురైతే 19న (మంగళవారం) సుప్రీంకోర్టు ముందుకు రానున్న కవిత పిటిషన్ పై కొనసాగించాల్సిన వాదనలపై చర్చించారు.

### సింపుల్ గానే ముగిసిన తొలి రోజు.

ఏడు రోజులు ఈడీ కస్టడీలో ఉన్న కవితకు తొలిరోజు సింపుల్ గానే ముగిసినట్లు తెలిసింది. ఒంటరిగా ఉన్నప్పటికీ మొక్కవోని ధైర్యంతో ఆమె మొదటి రోజు ప్రారంభించినట్లు సమాచారం. కస్టడీలో ఉన్న మహిళలను ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే విచారించాలని నిబంధనలు ఉన్నట్లు న్యాయనిపుణులు చెబుతున్నారు. ఈ నిబంధనలను అనుసరించి ఉదయం 10 గంటల తర్వాత ఆమెను ఈడీ అధికారులు క్వశ్చన్ చేసినట్లు తెలిసింది. డిప్యూటీ డైరెక్టర్ భానుప్రియ మీనా, ఈడీ ఆఫీసర్ తుమ్మోజీ వరలక్ష్మీ సమక్షంలో విచారించినట్లు సమాచారం. లిక్కర్ స్కాంకు సంబంధించి పలు అంశాలపై ఆమెను ప్రశ్నించారు. ఈ కేసులో మాజీ ఆడిటర్ బుచ్చిబాబు, అభిషేక్ బోయిన పల్లి, శ్రీనివాస్ ఇతరులు ఇచ్చిన వాంగ్మూలంపై ఆమె స్టేట్మెంట్ ను రికార్డు చేసినట్లు తెలిసింది. అయితే దాదాపు ఏడు గంటల విచారణ సమయంలో ఎక్కువ సేపు కవితను ఒంటరిగానే వదిలేసినట్లు తెలిసింది. మరోవైపు ఆదివారం సెలవుదినం కావడంతో ఈడీ అధికారులు కవితను విచారించలేదని చర్చ జరిగింది. కానీ, నిబంధనల్లో ఇలాంటి మినహాయింపులు లేవని ఈడీ వర్గాలు తెలిపాయి.

## నేటి నుంచి టెన్త్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)..

### ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధం

పదో తరగతి పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి ఉండదు. పరీక్ష విధుల్లో ఉండే అధికారులు, ఇన్విజిలేటర్లు, సిబ్బంది ఎవరూ సెల్‌ఫోన్లు వాడకూడదని అధికారులు తెలిపారు. పది పరీక్ష విధులు నిర్వహించే ఉద్యోగులు అందరూ తప్పనిసరిగా ఫొటో ఐడెంటి కార్డు ధరించాలి. పరీక్షల విధులు నిర్వహించే సిబ్బందిని పరీక్ష ముగిసే వరకు బయటకి వెళ్లేందుకు అనుమతించరు. విద్యార్థులు ఎలక్ట్రానిక్ సబంధించిన ఎటువంటి పరికరాలు పరీక్షా కేంద్రాల్లోనికి తీసుకురాకూడదని తెలిపారు.

### పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాలు

ప్రతి పరీక్షా కేంద్రంలోని చీఫ్ సూపరింటెండెంట్ గదిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది.

## నూతనంగా ఏర్పాటు చేసిన అంతరాష్ట్ర చెక్ పోస్ట్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండల పోలీసుల పర్యవేక్షణలో బోనకల్ పోలీసులు ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్పోస్ట్ ఏర్పాటు చేశారు.సరైన ఆధారాలు లేకుండా డబ్బు, మద్యం తదితర అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ముందస్తుగా చెక్క పోస్టులు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై మధు బాబు తెలిపారు.మండల పరిధిలో ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ ను ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ జి మధుసూదన్ నాయక్,తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్,గిర్దావర్ గుగులోత్ లక్ష్మణ్ తో కలిసి సందర్శించారు.ఎన్నికల దృష్ట్యా 24గంటలు పటిష్ట బందోబస్తు నిర్వహించాలని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే ఉన్నత అధికారుల సూచనలు తీసుకోవాలన్నారు. పోలీస్ సిబ్బంది తదితరున్నారు.

## రజకుల ఆణిముత్యం తమ్మారపు బ్రహ్మయ్యకు

### రజక సంఘం రాష్ట్ర కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



తెలంగాణ రజక సంఘం రాష్ట్ర కమిటీ వైస్ చైర్మన్ గా మండల పరిధిలోని గోవిందాపురం (ఎల్) గ్రామానికీ చెందిన తమ్మారపు బ్రహ్మయ్య ని నియమిస్తూ రజక సంఘం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. నూతనంగా వైస్ చైర్మన్ గా నియమితులైన బ్రహ్మయ్య రాష్ట్ర బాడీ నియమ నిబంధనలు,ఆదేశాలకు అనుగుణంగా రజకుల అభివృద్ధికి పని చేయాలనీ సంఘం నాయకులు కోరారు. నూతనంగా రాష్ట్ర కమిటీ వైస్ చైర్మన్ గా నియమితులైన బ్రహ్మయ్య నియామక పత్రం అందుకున్న అనంతరం మాట్లాడుతు గత ప్రభుత్వం రజకుల నమ్మించి మోసం చేశారని,కానీ నేడు కాంగ్రెస్స్ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీలతో పాటు ఇతర కులాలకు న్యాయం చేశారని అన్నారు.రజకుల అభివృద్ధికి తన వంతూ అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

## మండలంలో జోరుగా రాత్రి వేళలో అక్రమ మట్టి రవాణా

### అధికారుల పర్యవేక్షణ శూన్యం

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



మండల కేంద్రంలో రాత్రిపూట జోరుగా మట్టి దందా కొనసాగుతుంది.రాత్రి అవ్వడంతో అధికారులు ఎవరూ లేని పక్షంలో వారి దందా అడ్డు అదుపు లేకుండా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది.రాత్రి అయితే ఎవరు చూడరంటూ కాపలాలు కాస్తూ మట్టినీ ట్రాక్టర్ల ద్వారా మితిమీరిన వేగంతో తరలిస్తున్నారు. అధికారుల కళ్ళుగప్పి కొనసాగుతున్న ఈ మట్టి దందాను ఆపే వారే లేరా అంటూ బోనకల్ సెంటర్లో పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.జనావాసాలు తిరిగే మధ్య మట్టి ట్రాక్టర్లు అతివేగంతో తిరుగుతుంటే ఏమైనా జరిగితే దానికి బాధ్యులు ఎవరు వహిస్తారు అంటూ పలువురు చర్చించుకుంటున్నారు. అధికారుల అనుమతి లేకుండా సాగుతున్న ఈ మట్టి దందాను అరికట్టే నాధుడే లేడంటూ విమర్శలు జోరుగా నడుస్తున్నాయి. తక్షణమే ఈ మట్టి దందాపై చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066